


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

బుధవారం 18, సెప్టెంబరు 2024





# తిరుపతి నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత







**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు.**

**నగరాన్ని శుభ్రంగా ఉంచుదాం-ఎమ్మెల్సీ సిపాయి.**

**పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు - కమిషనర్ మౌర్య.**

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మహతి ఆడిటోరియం నుంచి తారకరామ స్టేడియం వరకు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, కమిషనర్ ఎన్. మౌర్య, కార్పొరేటర్లు నరసింహాచారి, కల్పన, నారాయణ, అధికారులు, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతిని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని అన్నారు. నగరంలో అపరిశుభ్రతకు ఏ ఒక్కరూ తావు ఇవ్వకూడదు అన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన గొప్ప పథకం స్వచ్ఛభారత్ అన్నారు. మోది స్ఫూర్తితో రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమలు చేస్తున్నారని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంత సమాజం సాధ్యమని అన్నారు. తిరుపతిని స్వచ్ఛత హి సేవ లో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా కృషి చేసి తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరు నగరపాల సంస్థ సిబ్బందికి సహకరించాలన్నారు. స్వచ్ఛ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. తిరుపతి పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.

కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ లో భాగంగా నగరంలో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రెండు వారాలు పాటు ఈ కార్యక్రమాలు చేస్తున్నామని

7లో



## కమిషనర్ ఎన్.మౌర్య గారి నేత్రత్వంలో అధికారులు, సిబ్బంది వరద బాధితులకు సహాయం

తిరుపతి, నవంబర్ 17: రాష్ట్రంలో అధిక వర్షాల కారణంగా నష్టపోయిన వరద బాధితులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య గారి నేత్రత్వంలో అధికారులు, సిబ్బంది తమ వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ గారికి స్థానిక కలెక్టరేట్ నందు అక్షరాల 4,90,000 రూపాయల చెక్కును మంగళవారం అందజేయడం జరిగింది.

# నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లలు ఆరోగ్యంగా చురుకుగా ఉంటారు...




**ఆల్బెండజోల్ తగు మోతాదులో మాత్రలు వాడటం ద్వారా నులిపురుగులను నిరూలించవచ్చును**

**జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్**

తిరుపతిటౌన్, సెప్టెంబర్ 17,మనం న్యూస్: పిల్లలకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కొరకు ఈరోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. స్థానిక పండిట్ జవహర్లాల్ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాల నందు జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే) లో భాగంగా పాఠశాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు

7లో



## ప్రపంచం మెచ్చిన నేత ప్రధాని నరేంద్ర మోదీజీ

**మోదీజీ పాలనా దక్షత వల్లే భారత్ అన్ని రంగాలలో రాణిస్తోంది.**

**దేశ ప్రధాని పుట్టినరోజు వేడుకల్లో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు**

మనం న్యూస్ ప్రతినిధి, చిత్తూరు, సెప్టెంబర్-17: ప్రపంచం మెచ్చిన నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీజిని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోడీజీ పుట్టినరోజు వేడుకలను చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన మోదీజీ జన్మదిన వేడుకలకు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరై.., జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీజీ సమర్థ నాయకత్వం వల్లే భారతావని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం ఓ శ్రామికుడిలా ఆయన పనిచేయడం స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలోని అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలను అమలుపరిచి, వారికి చేరువ చేయడం నరేంద్ర మోదీ పాలనాధ్యక్షతకు

7లో



## కోలా ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ జన్మదిన వేడుక

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 17,మనం న్యూస్. పీఎం నరేంద్రమోది జన్మదిన వేడుక మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు నందు పండ్లు, పాలు, బ్రేడ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఇన్చార్జి పార్థ సారధి, జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, వేదం కృష్ణయ్య, పుణ్యం డిల్లీ కుమార్, సుబ్రమణ్యం రాజు, కన్నా వెంకటేశ్వర్లు, జీవి అమర్నాథ్, చొక్కని రవి చంద్ర, కోనేటి అయ్యప్ప, రవి, చెందు, బొక్కశం యుగంధర్, డాక్టర్ నారాయణ, రవి ఆచ్చారి, సురా బిందు కుమార్, నంద్ర విద్య సాగర్, కుమార్, శివ, పసుపులేటి మురళీ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పెద్దలకు తన గోడు వినిపించిన మాలేపాటి బృందం





**కావలి రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం**

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 17:కావలి మాజీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు తన బృందంతో కలిసి టిడిపి పెద్దలతో తన గోడు వినిపించినట్లు తెలిసింది. మంగళవారం మలేపాటి సుబ్బానాయుడు రాష్ట్ర రాజధానిలో పలువురు టిడిపి ప్రముఖులను మంగళవారం కలిసి కావలి రాజకీయ సమాచారం పై చర్చించినట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్సీ, స్పీకర్ షరీఫ్ ని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే మంగళగిరిలోనే రాష్ట్ర టిడిపి అధ్యక్షులు మల్లా శ్రీనివాసులను, విజయవాడలోని మంత్రి పొంగూరు నారాయణ ను వారి నివాసంలో, అలాగే టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధను, ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ను, జోన్ 4, జోన్ 5 ప్రోగ్రాం కోఆర్డినేటర్ కుమార్ చౌదరిని, అలాగే టిడిపి ఎన్ ఆర్ టి కోఆర్డినేటర్ వేమూరి రవి ని ఇలా మరి కొంతమందిని రాజకీయ ప్రముఖులను మాలేపాటి సుబ్బానాయుడు అలాగే నెల్లూరు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, మరి కొంత మంది వారి బృందం కలిసి వీరందరినీ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలుస్తుంది. కావలి రాజకీయాలపై వారందరితో చర్చించినట్లు కూడా సమాచారం ఉంది. సందర్భంగా

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర లు పలు అంశాలపై చర్చించారు, తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసిన కార్యకర్తలు అందరికీ పార్టీ అండగా ఉండాలని విన్నవించుకున్నారు. వీరితోపాటు టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ, వై.గోపీచంద్ మరికొందరు ఉన్నారనీ తెలిపారు.



## కావలిలో జాతీయ నులి పురుగుల దినోత్సవం

**విద్యార్థులకు మాత్రలు మింగించిన మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్**

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 17: కావలి పట్టణంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం వైద్యాధికారులు, సిబ్బంది ఘనంగా చేపట్టి పూర్తి చేశారు. మంగళవారం కావలి పట్టణంలోని వెంగళరావు నగర్, వైకుంటపురం, పుల్లారెడ్డి నగర్, రాజీవ్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని పాఠశాలల్లో అనగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగులను పారదోలే క్రమంలో భాగంగా టాబ్లెట్లను మింగించారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపాలిటీ కమిషనర్ శ్రావణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు తన చేతితో టాబ్లెట్లు వేసి మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలను వైద్యాధికారులు, సిబ్బంది ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తూ ప్రజలకు, విద్యార్థులకు వారి జీవితానికి మంచి ఆరోగ్యవంతమైన పరిస్థితులను, వాతావరణాన్ని కల్పిస్తున్నందుకు వారిని అభినందించారు. డీవార్మింగ్ డే సందర్భంగా ఇలాంటివి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ రమ్య, డాక్టర్ ఫరూక్, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ వి వి మేఘనాథ్ చౌదరి, ఆయా సచివాలయాల ఏఎన్ఎంలు, ఆశ వాలంటీర్లు సిబ్బంది పాల్గొనీ సేవలు అందించారు.

## మొదటిరోజు హడావుడి తరువాత

# పట్టించుకునేవారు కరువు



**ఇది ఆధార్ నమోదు పరిస్థితి**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్ ): నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని కొన్ని వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు కోసం పోతే చుక్కలు చూపిస్తున్నారు. అధికారులు ఆధార్ నమోదు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ వాటి నిర్వహణపై పర్యవేక్షణ లేకపోవడం నిత్యం ఎన్ని ఆధారు నమోదు ప్రక్రియ జరుగుతుందో పరిశీలించకపోవడంతో వార్డు సచివాలయాల్లో మొక్కుబడిగా ఆధార్ నమోదు జరుగుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలో 167 వార్డు సచివాలయాలు గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే వాటిలో ఒక సచివాలయం ఎక్కడుందో ఇంతవరకు ఏ అధికారికి తెలియని పరిస్థితి. ఉన్న 166 సచివాలయాల పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అధికారులు తనిఖీలు లేకపోవడంతో కొన్ని సచివాలయాల్లో వాళ్ళు చెప్పిందే వేదం, వాళ్ళు చేసింది శాసనంగా మారిందని ఆరోపణలొస్తున్నాయి. నగర పాలక సంస్థ పరిధిలోని కొన్ని వార్డు సచివాలయాల్లో ఉచితంగా ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆధార్ కార్డు కు

సంబంధించి ఏమైనా తప్పులుంటే సరి చేసుకోవడం మార్పులు, చేర్పులు ఉంటే చేయించుకునేందుకు అవకాశం కల్పించారు. అయితే చాలామంది ప్రజలకు అవగాహన లేక నగదు చెల్లించి బయట ఆధార్ నమోదు కేంద్రాలకు వెళ్ళవలసి వస్తుంది. పేద ప్రజలు వార్డు సచివాలయాల్లో ఉచితంగా ఆధార్ నమోదు చేయించుకునేందుకు వెళ్లినప్పటికీ అక్కడ కనీసం వారికి ఆధార్ నమోదు కు సంబంధించిన అప్లికేషన్ ఇచ్చేవారు కూడా కొన్ని చోట్ల లేకపోవడం విశేషం. దీంతో నిరుత్సాహం చెందినవారు బయట ప్రవేట్ కేంద్రాల్లో డబ్బులు ఇచ్చి ఆధార్ నమోదు చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆధార్ తప్పనిసరి కావడంతో వాటిలో ఏదైనా మార్పులు చేర్పులు చేసుకోవాల్సి ఉన్నప్పటికీ ప్రజలు ఈ ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేవలం వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదుకు సంబంధించి మొదట హడావుడి చేసిన అధికారులు, తరువాత నిత్యం ఎన్ని ఆధార్ కేంద్రాల్లో ఆధార్ నమోదు జరుగుతుందనే ప్రక్రియను పరిశీలించకపోవడంతో అక్కడ కొందరు ఆడిందట పాడింది పాటగా మారిందని పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కొన్ని వార్డు సచివాలయాలకు సంబంధించిన తెలిపే బోర్డులు కూడా లేకపోవడం విశేషం. అధికారులు తనిఖీలు లేకపోవడంతో మొక్కుబడిగా కొన్నిచోట్ల ప్రజలకు వార్డు సచివాలయాల్లో సేవలు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఆధార్ నమోదు కేంద్రాల్లో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తే అక్కడ నిత్యం ఎన్ని ఆధార్ కు నమోదు సంబంధించి ఎన్ని జరుగుతున్నాయా తెలుస్తుందని పలు వురు అంటున్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ శిల్ప**

(వెదురు కుప్పం: మనం న్యూస్ సెప్టెంబర్ 17): వేదురు కుప్పం మండలం కేంద్రంలో వైయస్సార్ డిగ్రీ కాలేజ్ ఆవరణంలోభారతదేశానికి ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా 22 కోట్ల మంది పిల్లలు నులిపురుగుల బారిన పడుతున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని

డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ శారద గారు అధ్యక్షులుగా వ్యవహరించారు. హెల్త్ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన హెల్త్ వర్కర్స్ యర్రసానమ్మ మరియు ఆశా కార్యకర్తలు నులిపురుగుల మాత్రలను విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం పంచాయతీ సర్పంచ్ శిల్ప పాల్గొని విద్యార్థులకు మంచి సందేశాన్ని ఇచ్చారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా



ఉంచుకోవడం, తినే పండ్లు కూరగాయలు ఒకటికి రెండుసార్లు కడుక్కోవడం, వండిన ఆహారాన్ని మూతలు వేసి భద్రంగా ఉంచడం, మరుగుదొడ్లను ఉపయోగించడం, పోషకాహారాన్ని తీసుకోవడం, చెడిపోయిన ఆహారాన్ని సేవించకుండా ఉండటం, మంచి నీటిని తీసుకోవడం వలన నులిపురుగులు కడుపులో ఏర్పడే అవకాశం ఉండదన్నారు. చాలామంది పిల్లలు ఆ శుభ్రంగా ఉండటం వలన వారు నులిపురుగుల సమస్య ఎదుర్కొంటున్నారన్నారు. నులిపురుగుల మాత్రలు వేసుకోవడం వల్ల సమస్యలు వచ్చే అవకాశం లేదన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ నులిపురుగులను అరికట్టినట్లయితే శారీరకంగా దృఢంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# వైసి జేమ్స్ పాలిటెక్నిక్ కళాశాలకు క్రీడా సామాగ్రి వితరణ కార్యక్రమం

**ఇంజనీర్ కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్**

కుప్పం సెప్టెంబర్ 17 మనం న్యూస్: కుప్పం సంబంధించి వై. సి . జేమ్స్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ క్రీడ సామాగ్రిని వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం లయన్స్ క్లబ్ వారు వై.యస్.జేమ్స్ పాలిటెక్నిక్ కళాశాల కు క్రీడ సామాగ్రిని వితరణ చెయ్యాలని అక్కడ ఉన్న విద్యార్థులు క్రీడలలో రాణించాలని ఆశించి వారు ముందుకు రావడం అందుకు







అవసరమైన నిధులు కోసం మా బి.సి.యన్ విద్యాసంస్థలను లయన్స్ క్లబ్ వారు కోరగా క్రీడ సామాగ్రిని వితరణ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ అడ్వైసర్ డా. ఎ. మహేష్ మాట్లాడుతూ అడిగిన వెంటనే మరు మాట మాట్లాడకుండా విద్యార్థుల క్రీడ అభివృద్ధికి యాభై వేల రూపాయల విలువ గల క్రీడ సామాగ్రిని ఆయన అందించారన్నారు.డా.సునీల్ రాజ్ ఎప్పుడు కుప్పం ప్రాంత విద్యా.మరియు క్రీడ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.తమ కళాశాలకు క్రీడ సామాగ్రిని అందించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా / జగన్నాధ రావు తమ కళాశాల విద్యార్థులు క్రీడ సామాగ్రిని అందించినందుకు డా. సునీల్ రాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల తరుపున ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది డా.సునీల్ రాజ్ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పి.జి.సెల్వం,సెంథిల్,ప్రసాద్, చరణ్ ,కృష్ణమూర్తి, జ్యోత్స్న , శిరీష , కళాశాల పి. డి. డా రమేష్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిలో కలసి నడుద్దాం

**రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి నిధులు రెడ్డి**

చౌడేపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్: పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధిలో కలిసి నడుద్దామని తెలుగుదేశం పార్టీ నాయకులను రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కోరారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి ప్రజలు వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఎన్నికల అప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలి కానీ తర్వాత అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు కర్ణాటక సరిహద్దు నుంచి పుంగనూరు చౌడేపల్లి మీదుగా అన్ని మండలాలను కలుపుతూ రొంపిచర్ల క్రాస్ వద్ద జాతీయ రహదారికి రోడ్డును ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీ ని కోరినట్లు వివరించారు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామని గుర్తు చేశారు ముఖ్యంగా బోయకొండ గంగమ్మ ఆలయం ఆగస్తీశ్వరుని కొండ లాంటి ఆలయాల అభివృద్ధికి కృషి చేశామన్నారు వందల ఏలనాటి అగస్తీశ్వర స్వామి కొండకు తారు రెడ్డు వేసిన ఘనత తమకు దక్కిందన్నారు అమరావతి రహదారులతోపాటు పుంగనూరు నియోజకవర్గంలోని రొంపిచర్ల క్రాస్ వరకు వెళ్లే రోడ్డు విషయమై పుంగనూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి రోడ్డును ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు వర్షాభావ పరిస్థితుల వల్ల చౌడేపల్లి మండలంలో త్రాగునీటి సమస్య అనేక గ్రామాల్లో నెలకొని ఉన్నాయని వాటర్ గ్రిడ్ పథకం ద్వారా అన్ని గ్రామాలకు మంచినీటి వసతి కల్పించాలని సూచించారు ఇప్పటికే పుంగనూరు నియోజకవర్గంలో వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు టెండర్లు పూర్తి అయ్యాయని సర్వే సైతం అయింది అన్నారు ఇక పనులు చేయడమే తరువాయి అన్నారు కేంద్ర ప్రభుత్వ వాటా 50 శాతం నిధులు సమకూర్చాలని తగ్గిన 50 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తీసుకొచ్చి వాటర్ గ్రిడ్ పనులు పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన సూచించారు పుంగనూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తే సంతోషిస్తామన్నారు అందుకు తాము సైతం సహకరిస్తామన్నారు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ప్రజలు కార్యకర్తలకు అండగా ఉంటామని సమస్యలు పరిష్కార దిశగా అడుగులు వేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు అనంతరం ప్రజలు కార్యకర్తల విన్నధులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి జెడ్పిటిసి దామోదర్ రాజు ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహులు యాదవ్ మాజీ ఎంపీపీలు కూరపర్తి అంజిబాబు రెడ్డి ప్రకాష్ రుక్మిణమ్మ చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కళ్యాణ్ భరత్ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మాజీ సభ్యుడు పవన్ రాయల్ వైకాపా సేవాదళ్ జిల్లా నాయకుడు హరీష్ రాయల్ చౌడేపల్లి సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ శ్రీనివాసులు రెడ్డి తొండా శ్రీరాములు అల్తాఫ్ భాషా మండలంలోని పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డీప్ శానిటేషన్ పై డ్రోన్ కెమరా ద్వారా పర్యవేక్షణ

శాంతిపురం మండలం సెప్టెంబర్ 17 మనం న్యూస్ : డ్రోన్ కెమరా ద్వారా పారిశుధ్య పనుల పర్యవేక్షణ కార్యక్రమంలో భాగంగా అత్యాధునిక డ్రోన్ కెమరా ద్వారా శాంతిపురం మండలంలోని కెనమాకులపల్లి గ్రామ పంచాయితీలో జరుగుతున్న డీప్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమమును పై అధికారులు పరిశీలించడం జరుగుచున్నది. చిత్తూరు జిల్లా కలెక్టర్,మరియు కుప్పం కడ పథక సంచాలకులు వారి ఆదేశములు ప్రకారం మండలంలో గత రెండు





వారాలుగా జరుగుతున్నటువంటి డీప్ శానిటేషన్ డ్రైవ్ కు ప్రజల వద్ద నుండి సహకార భాగస్వామ్యం మరియు మంచి స్పందవ వస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య మైనటువంటి 10 కార్యక్రమాలు చేపట్టబడుతున్నవి. ముళ్ళ పొదలు తొలగించుట, సైడ్ డ్రైన్ శుభ్రం చేయుట, చెత్త దిబ్బలు మరియు పేడ దిబ్బలు తొలగించుట, ట్యాంకులు శుభ్రపరచుట, క్లోరినేషన్ చేయుట, ఎస్ డబ్ల్యూపిసి షెడ్ల నిర్వహణ మొదలగు అన్ని కార్యక్రమాలు ఎక్కువ సంఖ్యలో కూలీలను మరియు జేసిబి ట్రాక్టర్ యంత్రాలను వినియోగించి చేస్తున్నారు. దీని ద్వారా ఇప్పటివరకు ఈ కార్యక్రమం జరిగిన గ్రామ పంచాయితీలు అన్ని కూడా పరిశుభ్రంగా ఉన్నవి మరియు అంటువ్యాధులు ప్రబలుటకు అవకాశం లేకుండా కూడా ఈ కార్యక్రమం దోహద పడుతున్నది. సెప్టెంబర్ మాసం అంతమునకు 11 గ్రామ పంచాయితీలు పూర్తి కాబడి అక్టోబర్ మాసంలో మిగిలిన 12 గ్రామ పంచాయితీలు పూర్తి చేయుటకు కార్యచరణ ప్రణాళిక చేపట్టబడిందని 17.09.2024 వ తేది కెనమాకులపల్లి గ్రామ పంచాయితీలో జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్, పంచాయతి కార్యదర్శి, కెనమాకులపల్లి గ్రామ పంచాయతీ, పాఠశాల విద్యార్థులు, సర్పంచ్ ఎ.వి.జయరాం , మండల టిడిపి నాయకులు, ప్రజలు స్వచ్ఛందగా పాల్గొని నినాదాలు చేసి పరిశుభ్ర శాంతీపురం కొరకు పిలుపునిచ్చారు.

# మున్సిపాలిటీకి సంబంధించి తొమ్మిదో వార్డులో ప్రజా సమస్యల ప్రజా వేదిక కార్యక్రమం

**మున్సిపల్ కమిషనర్ మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ మునిరత్నం**

కుప్పం సెప్టెంబర్ 17 మనం న్యూస్: కుప్ప మున్సిపాలిటీకి సంబంధించి 9వ వార్డు మోడల్ కాలనీ, తోట్లిగానిపల్లి మరియు మల్దేపల్లి కొత్తూరు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిరహించిన మునిసిపల్ కమిషనరు వి.శ్రీనివాస రావు 9వ వార్డు మోడల్ కాలనీ, తోట్లిగానిపల్లి మరియు మల్దేపల్లి కొత్తూరు నందు ఉదయం 11.00 గంటల నుండి కుప్పం మునిసిపల్ కమిషనరు శ్రీ వి.శ్రీనివాస రావు గారిచే నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు నియోజకవర్గ ఇంచార్జ్ పి.ఎస్.మునిరత్నం ప్రసంగిస్తూ నారా చంద్ర బాబు నాయుడు గారి ఆలోచనలకు అనుగుణంగా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను పరిష్కరించడం చాలా సంతోషకరమని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన నిజమైన లబ్దిదారులు నష్టపోకుండా పతకాల లబ్ది







చేకూరుతుందని ఈ కార్యక్రమముకు శ్రీకారం చుట్టిన మునిసిపల్ కమిషనరు గారి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ప్రజల నుండి వివిధ రకాల సమస్యలు ముఖ్యంగా ఈ ప్రాంతము నందు స్మశానము లేనందున స్మశానమునకు స్థలము ఏర్పాటు మరియు ఇంటి అనుభవ ధ్రువపత్రాలు మంజూరు చేయాలని కోరియున్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీ దారులకు అక్కడికక్కడే ఎండార్స్ మెంట్ జారీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ అధ్యక్షులు రాజకుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యేంద్ర శేఖర్ , మాజీ సర్పంచ్లు గోపి నాథ్ మని , కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్ , సోమశేఖర్ , స్థానిక తెదేపా నాయకులు నాగభూషణం, టి.కే సోమశేఖర్ , గని ఉల్లా మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘం సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## 2 వరకు ప్రధాని మోడీ సేవా జన్మదినోత్సవాలు

**నేషనల్ కిసాన్ మోర్చా వెల్లడి**

మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని.. ఈరోజు 17వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ గాంధీ జయంతి వరకు సేవా కార్యక్రమాలను తలపెట్టినట్లు.. నేషనల్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి , తిరుపతి జిల్లా జనరల్ సెక్రెటరీ పెను బాల చంద్రశేఖర్లు వెల్లడించారు. తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం మీడియా ముందు బిజెపి నాయకులు జనార్దన్ , డాక్టర్ శ్రీహరి రావు తదితరులతో కలిసి వీరు మాట్లాడుతూ.. ఈ పక్షం రోజులపాటు జన్మదినోత్సవాలలో రక్తదానం , పాఠశాలలో సేవా కార్యక్రమాలు తదితర వాటిని నిర్వహిస్తూ.. చివరిగా అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి రోజున జయంతోత్సవాలు సమాప్తం అవుతాయని పిలుపునిచ్చారు.

## దేశ రాజకీయాలలో దిగ్గజం ఏచూరి




చింత మోహన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి కి శ్రద్ధాంజలి ఘటించిన ఉభయ కమ్యూనిస్టులు భారత రాజకీయాలలో దిగ్గజంగా.. పేరుగాంచిన కామ్రేడ్ సీతారాం ఏచూరి కి ప్రెస్ క్లబ్లో మాజీ కాంగ్రెస్ మంత్రి చింతా మోహన్ ఆధ్వర్యంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులు .. హాజరై ఏచూరి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘట్టించారు. అనంతరం చింతా మోహన్ మాట్లాడుతూ .. తనకు రాజకీయాలలో స్ఫూర్తి సీతారాం ఏచూరి అని కొనియాడారు. శ్రద్ధాంజలి ఘటించడంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల నేతలు కందారపు మురళి , వంద వాసి నాగరాజు , చిన్నం పెంచలయ్య , కుమార్ రెడ్డి , రాయపాటి హరికృష్ణ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి , సావిత్రమ్మ , శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముంగరమడుగు పంచాయతీలో త్వరితగతిన కాలువ పనులు.



బంగారుపాలెం సెప్టెంబర్ 17. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ముంగరమడుగు పంచాయతీలో పారిశుధ్యం మెరుగుగా ఉండాలనే ఉద్దేశంతో, ప్రజలు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండాలని పంచాయతీ సెక్రెటరీ జ్యోత్స్న ఆధ్వర్యంలో రెండు రోజులుగా కాలువ పూడిక తీత పనులు శరవేగంగా సాగుతున్నాయి. అలాగే ఇందుకు సర్పంచ్ కూడా సహకరిస్తూ పంచాయతీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని స్థానిక సర్పంచి ఎన్. కుమారి తెలియజేశారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్త తీసుకున్న పంచాయతీ సెక్రటరీ జోష్నాకు కృతజ్ఞతలు తెలిపారు.

## బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి.

బంగారుపాళ్యం సెప్టెంబర్ 17. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రిని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యా దారి ఆకస్మికంగా మంగళవారం ఉదయం 9 గంటలకు తనిఖీ చేశారు. హాస్పిటల్లో పరిశుభ్రతను పాటించాలని, నిరుపయోగంగా ఉన్న వస్తువులను పక్కకు తీసివేయాలని, ఉపయోగంలో లేని అంబులెన్స్ చాలా రోజులుగా హాస్పటల్లో ఉండనాన్ని చూసి గమనించిన ఆమె ఇలాంటి వాహనాలు ఇక్కడ ఉండరాదని హాస్పిటల్స్ సిబ్బందికి సూచించారు. అలాగే హాస్పిటల్లో ఆక్సిజన్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడంతో వాటిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని వెంటనే వాటిని ఉపయోగంలో ఉంచాలని ఆమె డాక్టర్ శిరీష కు సూచించారు. గత ప్రభుత్వంలో నిర్మించిన నూతన భవనాన్ని, వెంటనే అమల్లోకి తేవాలని హాస్పటల్ ను వెంటనే పునః ప్రారంభించాలని అక్కడికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ తెలిపారు. అలాగే ట్రిబుల్ ఐటీ కి కూడా పరిమిషన్ ఇప్పించాలని పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరిని కోరారు. ఎన్ హెచ్ రోడ్డు హైవేలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండటంతో వీటిపై త్వరలో ఎస్పీని కలవనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. కార్యక్రమంలోపలమనేరు ఆర్డిఓ మనోజ్ కుమార్, మండల తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో శంకరయ్య, ఎంఈఓ వన్ పి.నాగేశ్వరరావు, టూ రమేష్ బాబు, విద్యుత్ ఏఈ రామిరెడ్డి,అధికార సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసులు,హెడ్ కానిస్టేబుల్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుక కార్యక్రమం



కుప్పం సెప్టెంబర్ 17 మనం న్యూస్: కుప్పం పట్టణంలో ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన వేడుకలను కుప్పం పట్టణంలో నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ అధ్యక్షులు డాక్టర్



శివ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తిరుపతి గంగమ్మ దేవాలయంలో ప్రధానమంత్రి పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బస్టాండు కూడలిలో కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టడంతో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నులి పురుగులు నివారణ కార్యక్రమం.

కుప్పం సెప్టెంబర్ 17 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆవరణలో నులి పురుగులు నివారణకు మాత్రలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. విశ్వవిద్యాలయ




ఉపకులపతి ఆచార్య దొరస్వామి గారు,కులసచివులు ఆచార్య కిరణ్ కుమార్ గారు విద్యార్థులకు ఆరోగ్యం పైన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తూ మాత్రలు ఇచ్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య యశోద, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ కిషోర్, డాక్టర్ శోభారాణి, మరియు డాక్టర్ శైలమ్మ మరియు వివిధ విభాగాలకు సంబంధించిన విద్యార్థులు మరియు పి ఆర్ ఓ గణేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి ఆలయంలో పౌర్ణమి గరుడసేవ



తిరుమల,17సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 18వ తేదీన పౌర్ణమి గరుడసేవ జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా తిరుమలలో గరుడసేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాత్రి 7 నుండి రాత్రి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.

## ఈ నెల 19 వ తేదీ న బంగారుపాళ్యంలో ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన.




బంగారుపాళ్యం సెప్టెంబర్ 17. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం లో ఈనెల 19వ తేదీన గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించనున్నట్లు, ఏర్పాట్లపై పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ , జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యంలో ఒక్క రోజు నారా లోకేష్ పర్యటిస్తారు. మంత్రి కార్యక్రమాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ , చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే మురళీమోహన్, జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జరుగుతున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. దీనిపై తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్. పి.జయప్రకాష్ నాయుడు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశమై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన సూచించారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్



తిరుపతిటౌన్, సెప్టెంబర్ 17 : విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఘనంగా పుష్పాంజలి ఘటించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా జాయింట్ మాట్లాడుతూ.. సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని తెలిపారు. కమ్మరి, వడ్ల, స్వర్ణకార, శిల్ప కంచరీ వంటి వృద్ధులను సృష్టించి సమాజానికి అవసరమైన వస్తువులను తయారు చేసుకునేలా ఎనలేని కృషి చేశారని తెలిపారు. విశ్వం యొక్క మొదటి వాస్తుశిల్పిగా విశ్వసించే విశ్వకర్మను పూజించడం ద్వారా ప్రజలు విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని అన్నారు. కావున విరాట్ విశ్వకర్మను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు సన్మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## "మానవత"కు నాగరాజాచారి భూరి విరాళం

**బాడీ ఫ్రీజర్ కై 70 వేల రూపాయల చెక్కు అందజేత**

**నాగరాజాచారిని అభినందించిన తిరుపతి మానవతామూర్తులు**



తిరుపతి సెప్టెంబర్ 17: దుఃఖంలో ఉన్న వారిని ఓదార్చి మన ప్రయత్నం ద్వారా ఒక్క కన్నీటి బొట్టునైనా ఆపగలగాలనే లక్ష్యంతో ఏర్పాటైన మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు టీటీడీ ఉద్యోగి నాగరాజాచారి భూరి విరాళాన్ని ప్రకటించి 70 వేల రూపాయల చెక్కును మానవతా మూర్తి సైకం జయచంద్ర రెడ్డి చేతులమీదుగా తిరుపతి మానవత శాఖ చైర్మన్ భార్గవ, కో చైర్మన్ రాళ్లపల్లి మాధవ నాయుడు, అధ్యక్షులు ఎంవి రమణ సభ్యులు రిటైర్డ్ హెడ్ మాస్టర్ వేణుగోపాల్ ఎం కిరణ్ కుమార్ లకు అందజేశారు. ఈ సందర్భంగా మానవతామూర్తులు మాట్లాడుతూ తిరుపతిలో మానవతా సేవలు అందించేందుకు ఇప్పటికే శాంతిరథం, నాలుగు బాడీ ఫ్రీజర్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. దాత నాగరాజా చారి మాట్లాడుతూ శాంతిరథంకు మూడు లక్షల రూపాయలు చెక్కును అందజేసిన సైకం జయచంద్ర రెడ్డి గారి స్ఫూర్తితో తాను బాడి ఫ్రీజర్ను మానవతా శాఖకు అందించడం జరిగిందన్నారు. తిరుపతి మానవతా శాఖ ద్వారా సేవలో పొందేందుకు సెల్ నెంబర్ 944 144 9525 మరియు 62 81 43 33 97 లను సంప్రదించి పొందవచ్చునన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 123 శాఖలతో 80000 మంది సభ్యులతో సామాన్య ప్రజలకు సేవలు అందించేందుకు మానవతా స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసిన వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు

## సెప్టెంబర్ 19 న గురువారం కుప్పం ఎం పి డి ఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం: జిల్లా కలెక్టర్



కుప్పం సెప్టెంబర్ 17 మనం న్యూస్: కుప్పం ఎం పి డి ఓ కార్యాలయం లో గురువారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి నియోజక వర్గ, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని, నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యకమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## శ్రీ బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం.



చంద్రగిరి సెప్టెంబర్ 17 మనం న్యూస్ : చంద్రగిరి లోని శ్రీ బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా 11వ రోజు వినాయకుడి ఆలయం దగ్గర మంగళవారం అన్నదానం నిర్వహించారు. ముస్లింలు హిందువులు బాయ్ బాయ్ అంటూ స్థానిక కొత్తపేట మసీదు కూడలి సమీపం లో వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా స్థానికులు, శ్రీ గణేష్ యూత్ కమిటీ మరియు ముస్లింలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం వినాయక స్వామి వారికి అభిషేకం గావించి నైవేద్యం సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్వర్ సమీర్, సాయి, హరీఫ్, నితిన్, ఏనుగుల హేమనిధి, ఠాగూర్ లోఖి, హరి, జ్యోతి, ఈశ్వరి పాల్గొన్నారు.

**శ్రీవారి భక్తులకు పరిశుభ్రమైన వాతావరణంలో**

# నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలి

**హెూటళ్ల నిర్వాహకుల అవగాహన కార్యక్రమంలో టీటీడీ ఈవో**





తిరుమల,17సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆరోగ్య భద్రతకు టీటీడీ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, అందుకే తిరుమలలోని హెూటళ్ల వ్యాపారులకు ఆహార భద్రత విభాగంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. ఆస్థాన మండపంలో టీటీడీ ఆరోగ్య మరియు ఎస్టేట్స్ విభాగాలు ఆహార భద్రత విభాగం తో కలసి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఈవో ప్రసంగిస్తూ, తిరుమలకు విచ్చేసే భక్తుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఉందన్నారు. అన్ని తినుబండారాల దుకాణాలు, ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆహార భద్రతా చట్టాలను పాటించాలని, లేనిపక్షంలో ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని హెూటల్ యజమానులందరూ చక్కగా వినియోగించుకోవాలని ఈవో కోరారు. అంతకుముందు ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ పూర్ణచంద్రరావు తిరుమలలోని రెస్టారెంట్లు మరియు తినుబండారాల యజమానులు పాటించాల్సిన పారిశుద్ధ్య పద్ధతుల, చట్టాలు గురించి వివరించారు. టీటీడీ ఈవో చొరవతో తిరుమల హెూటల్ యజమానులకు ఫోస్టాక్ (ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు శ్రీమతి ఆశాజ్యోతి, వెంకటేశ్వర్లు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన ప్రసాద్, విఎస్వో సురేంద్ర, ఫోస్టాక్ ట్రైనర్ ఆంజనేయులు, తిరుమల ఆహార భద్రత విభాగం అధికారి జగదీష్, తిరుమలలోని వివిధ హెూటళ్ళ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం





తిరుమల,17సెప్టెంబర్,మనం న్యూస్: తిరుమలలో అనంత పద్మనాభవ్రతం సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.

అనంత పద్మనాభ వ్రతాన్ని ప్రతి ఏటా తిరుమలలో భాద్రపద శుక్ల చతుర్దశి నాడు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఉదయం పూజలు చేసిన తరువాత శ్రీ సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేపట్టారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు.

శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందో అదేవిధంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి .. పచ్చదనాన్ని పెంచండి..

**ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కండి**

**చిత్తూరు పార్లమెంటు ప్రజలకు పిలుపునిచ్చిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**



మనం న్యూస్ ప్రతినిధి, చిత్తూరు, సెప్టెంబర్-17: కాలుష్యం అర్రులు చాస్తున్న నేపథ్యంలో.. ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, పచ్చదనాన్ని పెంచేందుకు, మొక్కలు నాటాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు ప్రజలకు పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీజీ పుట్టినరోజును పురస్కరించుకొని, మంగళవారం యాదమరి మండలం సమీపంలోని మహాసముద్రం జాతీయ రహదారి పరిసర ప్రాంతాలలో మొక్కల నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద రావు ముఖ్యఅతిథిగా హాజరై.., మొక్కలను నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక పోకడలు ప్రకృతి వినాశనానికి దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకి పచ్చదనం తగ్గిపోవడంతో.., కాలుష్యం అర్రులు చాస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మానవుని మనుగడకు అవసరమైన ప్రాణవాయునందించే.., చెట్ల పెంపకాన్ని కూడా.., ఆధునిక మానవుడు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచానికి ప్రమాదకారిణిగా తయారైన కాలుష్య నియంత్రణకు, పచ్చదనాన్ని పెంచడమే సరైన మార్గమన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ.., గుర్తించి ప్రకృతి పరిరక్షణకు నడుం బిగించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కటారి హేమలత, ఎక్స్ ఎమ్మెల్సీ దొరబాబు, పిడి కార్తీక్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలి

**పరిశుభ్రత, ఆహార అలవాట్లపై చిన్నారులకు అవగాహన కల్పించాలి.**

**జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.**




మనం న్యూస్ ప్రతినిధి, చిత్తూరు , సెప్టెంబర్-17: పిల్లల ఆరోగ్యం పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు. మంగళవారం చిత్తూరు లోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిశుభ్రంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. ఈ నేపథ్యంలో చిన్నప్పటినుంచే పిల్లలకు ఆహార అలవాట్ల, ఆరోగ్యం నియమాల పై అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొనే ప్రభుత్వం కూడా నులిపురుగుల దినోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ముఖ్యంగా చిన్నపిల్లలలో నులిపురుగుల వల్ల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, నులిపురులను నివారించే ఔషధాలను (మెడిసిన్స్) చిన్నపిల్లలకు అందించి, వారి సంపూర్ణ ఆరోగ్యానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. వైద్యుల సలహాలు పాటించి, ప్రమాదకర వ్యాధుల భారి నుంచి తమ పిల్లలను కాపాడుకోవాలని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఏటా జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల ద్వారా జాతీయ నులిపురుగుల దినోత్సవ ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. అదేసమయంలో చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు కావలసిన చర్యలను చేపట్టేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కటారి హేమలత, ఎక్స్ ఎమ్మెల్సీ దొరబాబు, ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకట ప్రసాద్, ప్రోగ్రామ్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ ఆర్ రవికుమార్, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలలో ఈవో విస్తృత తనిఖీలు





తిరుమల,17సెప్టెంబర్,మనం న్యూస్: టిటిడి ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మంగళవారం తిరుమలలోని సిఆర్ఓ జనరల్ మరియు నారాయణగిరి షెడ్లు, క్యూ లైన్‌లను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత మూడు రోజులుగా వరుస సెలవులు, పురటాసి మాసం రావడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో పాటు, ఎస్ఎస్‌డీ టోకెన్లు లేని భక్తులకు దాదాపు 20 నుండి 24 గంటల సమయం శ్రీవారి దర్శనానికి పడుతోందన్నారు. కావున దర్శనం కోసం భక్తులు తమ వంతు వచ్చే వరకు ఓపికతో వేచి ఉండాలన్నారు. వైకుంఠం కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్‌లు, బయట క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పాలు, టీ, కాఫీలను టీటీడీ యాజమాన్యం నిరంతరాయంగా అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులను కూడా టీటీడీ నియమించిందన్నారు. అంతకుముందు నారాయణగిరి షెడ్లు, బయట క్యూ లైన్ల వద్ద అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు పంపిణీని పరిశీలించారు. సి ఆర్ వో వెనుక భాగాన యాత్రికులు వేచి ఉండేలా ఒక వెయిటింగ్ హాల్ ను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత, ఆయన సిఆర్ఓ వద్ద ఉన్న యాత్రికుల సమాచార కౌంటర్‌ను పరిశీలించారు. యాత్రికులకు వసతి మరియు ఇతర సౌకర్యాలపై మెరుగైన సమాచారం ఎలా తెలియజేయాలనే దానిపై సంబంధిత సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, డిప్యూటీఈవోలు భాస్కర్, హరేంద్రనాథ్, వి ఎస్ ఓ సురేంద్ర, సిపిఆర్వో డాక్టర్ టి.రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## స్వచ్ఛత పరిశుభ్రత మన హక్కు.. రంగనాథయ్య

రేణిగుంట సెప్టెంబర్ 17,2024 :స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో ర్యాలీ ని నిర్వహించరు.

ఈ ర్యాలీలో మండల విద్యాశాఖ అధికారులు ఇందిరా దేవి కే.రంగనాథయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి విష్ణువర్ధనం సి.ఆర్.సి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు....

**పలు సేవా కార్యక్రమాలను నిర్వహించిన తేజోవతి**





రేణిగుంట సెప్టెంబర్ 17,2024: మంగళవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ నందు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు తేజోవతి సుమారు 50 మంది యాచాకులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంద్భంగా తేజోవతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అంచెలంచలుగా పార్టీలో ఎదిగి గుజరాత్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అలాగే వరసగా మూడోసార్లు దేశ ప్రధానిగా కొనసాగుతున్నారని ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్రమోదీ ప్రపంచ దేశాలలో భారతదేశ చరిత్రను చాటి చెప్పిన దేశ ప్రధానిగా ప్రపంచ అగ్ర నాయకుడుగా ఖ్యాతిని ఆర్జించిన ఏకైక జనాకర్షక పెద్దయనగా కీర్తిని సాధించిన నాయకులు నరేంద్ర మోది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఉపాధ్యక్షులు జాన్ మధుకర్ ,ఎతిందర్ రెడ్డి మునస్వామి రెడ్డి, వలపల రాజేంద్ర నాయుడు ,వెంకటమునిరెడ్డి,రాఘవులు వెంకటముని,ఐనూర్ భాస్కర్, శ్యామ్, కిషోర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణ - సామాజిక భద్రతే లక్ష్యం: ఎంపీడీఓ సోమశేఖర్ రెడ్డి





**ఈనెల17 నుంచి అక్టోబర్ 2 వరకు యుద్ధ ప్రాతిపదికన స్వచ్ఛత హీ సేవలు**

చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 17 మనం న్యూస్: స్వచ్ఛతా హి సేవలతో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ సామాజిక భద్రతను కల్పించేలా లక్ష్యంగా పనిచేయాలని ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు . మంగళవారం ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని భాకరాపేటలో మానవహారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రపరచుటలో యువతను స్వచ్ఛంద సేవా సంస్థలతో ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. అనంతరం సామూహిక మానవహారం శానిటేషన్ డ్రైవ్ తో పాటు ఆరోగ్య సంరక్షణ సేవలపై ప్రజలను భాగస్వామ్యం చేసేలా కార్యచరణను చేపట్టారు. రవాణా ప్రాంతాలలోనూ ఆధ్యాత్మిక ప్రాంతాలలోనూ, సంస్థాగత భవనాల ప్రాంతాలలోనూ, నీటిపారుదల నిల్వలు ఉన్నచోటను, వాణిజ్య మార్కెట్ సముదాయాల ప్రాంతాలలోనూ పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి సారించేలా అధికారులు పారిశుధ్య కార్మికులతో సమిష్టి కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది మానవహారం నిర్వహించారు.

# అమర రాజా సంస్థ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2 కోట్లు విరాళం

**తెంగాణకు రూ 1 కోటి రూపాయలు అందించింది**



తిరుపతి, సెప్టెంబర్ 17, 2024 : దాదాపు 2 బిలియన్ డాలర్ల అంతర్జాతీయ వ్యాపార సంస్థ, అమర రాజా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో వరద సహాయక చర్యలకు తమ వంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. ఈ బృందం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 1 కోటి మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 2 కోట్ల విరాళాలు అందించింది, తద్వారా రెండు రాష్ట్రాలలో ఇటీవలి వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు ఆపన్న హస్తం అందించింది.

అమరరాజా గ్రూపు సహ వ్యవస్థాపకురాలు శ్రీమతి అరుణ కుమారి గల్లా మరియు అమర రాజా ఎనర్జీ %ఁ% మొబిలిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విక్రమాదిత్య గౌరినేని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి, విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుకు తమ విరాళాలకు సంబంధించిన చెక్కుల ను అందజేశారు.

అమర రాజా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ జయదేవ్ గల్లా మాట్లాడుతూ" సామాజిక బాధ్యత పట్ల సంస్థ యొక్క దీర్ఘకాల నిబద్ధతను చెబుతూ వరదల వల్ల జరిగిన నష్టం పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఈ ఊహాతీత వరదల కారణంగా సంభవించిన విధ్వంసం లెక్కలేనన్ని కుటుంబాలు మరియు జీవనోపాధిని ప్రభావితం చేసింది. అమర రాజా వద్ద, ఇంతకాలం మాకు మద్దతుగా ఉన్న సమాజాన్ని ఆదుకోవడం మా కర్తవ్యంగా మేము భావిస్తున్నాము . ఈ కష్ట సమయంలో మేము అందిస్తున్న ఈ విరాళం, వారిని ఆదుకునేందుకు చేస్తున్న మా విస్తృత ప్రయత్నాలలో భాగం. ఈ కష్ట సమయంలో ప్రభావితమైన వారి త్వరిత పునరుద్ధరణ మరియు పునరావాసానికి ఇది దోహదపడుతుందని మేము ఆశిస్తున్నాము, "అని అన్నారు.

సమాజానికి తిరిగి ఇవ్వడంలో ఎల్లప్పుడూ ముందు ఉండే అమర రాజా గ్రూప్ అదే నమ్మకాన్ని మరియు అదే కార్యకలాపాలు నిర్వహించే చోట సమాజంపై సానుకూల మరియు శాశ్వత ప్రభావాన్ని సృష్టించాలనే తమ లక్ష్యం కు అనుగుణంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నాము. గత కొన్ని సంవత్సరాలుగా సంవత్సరాలుగా, ఈ మా సంస్థ తమ సీఎస్ఆర్ విభాగం రాజన్న ఫౌండేషన్ ద్వారా ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ నైపుణ్యం మరియు గ్రామాభివృద్ధి విభాగాలలో అనేక దాతృత్వ కార్యక్రమాలలో పాలుపంచుకుంది, సామాజిక సంక్షేమం పట్ల దాని తిరుగులేని నిబద్ధతను ప్రదర్శించింది.

ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించడం ద్వారా, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పునర్నిర్మాణం మరియు పునరుద్ధరణ కార్యక్రమాల ద్వారా సాధారణ స్థితికి పరిస్థితులను తీసుకురావాలన్న ఇతర సంస్థలతో సహాయ సహకారాలు అందించాలని గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుంది.

# చిత్తూరు జిల్లా లో డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ కే శ్రీనివాసులు వారి పర్యటన





బంగారు పాల్యం /కుప్పం,సెప్టెంబర్ 17: మనం న్యూస్. కుప్పం సిఓఈ లో ఉత్పత్తి చేస్తున్న అంటుకట్టిన కూరగాయలనారు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉందని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ కే శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళ వారం డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారు చిత్తూరు జిల్లా పర్యటన లో భాగంగా తొలుతమంగళవారం బంగారు పాల్యం మండలం లో మామిడి తోట ను సందర్శించి రైతు తో ఉద్యాన పంటల సాగు ప్రయోజనాల పై చర్చించగా ప్యాక్ హౌసుల సబ్సిడీ పెంచాలని రైతులు కోరారు. అనంతరం బంగారుపాళ్యంలో ఎం ఐ డి హెచ్ కింద ఏర్పాటు చేసిన కలెక్షన్ సెంటర్ ను పరిశీలించగా జిల్లా ఉద్యానవన శాఖాధికారి మధుసూధన్ రెడ్డి ఈ కలెక్షన్ సెంటర్ రైతులకు ఏ విదంగా ఉపయోగపడుతున్నాదో వివరించారు.

తదుపరి కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో కూరగాయల నారును అంటుకట్టడం మరియు అంటుకట్టిన కూరగాయల నారు సాగు చేసే విధానం మరియు మట్టి లేకుండా నీటితో మరియు ఇతర రూటింగ్ మీడియాతో సాగు చేసే విధానంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమమును డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారు, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ కలసి ప్రారంభించారు.

ఈ సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుప్పం సిఓఈ లో ఉత్పత్తి చేస్తున్న అంటుకట్టిన కూరగాయలనారు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉందని, దేశంలోనే కూరగాయల నారుపై అంటుకట్టే విధానం కేవలం కుప్పం సిఓఈ లోనే ఉందని దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ తో పాటు కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాలలోని రైతులు కూడా లబ్ధి పొందుతున్నారన్నారు. సి ఓ ఈ ప్రతి ఏటా దాదాపు ఒక కోటి నారు మొక్కలు ఉత్పత్తి చేస్తూ దేశంలోనే అన్ని సిఓఏల కన్నా ముందంజలో ఉందని తెలిపారు. ఇతర రాష్ట్రాల సి ఓ ఈ ల నుంచి వచ్చిన నోడల్ ఆఫీసర్లు ఈ మూడు రోజులు శిక్షణ కార్యక్రమంపై అవగాహన పెంచుకొని వారి వారి రాష్ట్రాలలో సైతం ఈ టెక్నాలజీని మరింత వ్యాప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల టెక్నికల్ స్టాఫ్ కు అంటు మొక్కల ఉత్పత్తిపై శిక్షణ కార్యక్రమాలు సి వై కుప్పంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ కుప్పం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉద్యాన పంటల సాగును మరింత ప్రోత్సహించి రైతులకు లాభసాటిగా మార్చడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయడానికి గౌ. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సూచనలతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దీని కొరకు కుప్పం నియోజకవర్గంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్ ఎంబసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ బ్రహ్మదేవ్ సి ఓ ఈ కార్యక్రమాలను ఇతర రాష్ట్రాల రైతులకు చేరువ చేయడానికి ఎంబసీ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని సి ఓ ఈ లు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీఎంఐపి బాలసుబ్రమణ్యం, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు మరియు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల నుంచి 16 సి ఓ ఏ ల నుంచి నోడల్ ఆఫీసర్స్ మరియు జిల్లాలోని ఉద్యాన అధికారులు రైతు నాయకుడు రాజేందర్ నాయుడు. నరసింహా నాయుడు.పెద్దబ్బ నాయుడు.బాలయ్య నాయుడు. పలువురుపాల్గొన్నారు.

# వైద్యం కొరకు ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్యం

**అందించుటతో పాటు వారికి అందించే ప్రతి వైద్య సేవలో బాధ్యతగా వ్యవహరించా : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి, సెప్టెంబర్17: వైద్యం కొరకు ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించుటతో పాటు వారికి అందించే ప్రతి వైద్య సేవలోనూ బాధ్యతగా అన్ని స్థాయిలలో ఆసుపత్రి నందు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తిరుపతి ఎస్వీఆర్ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (రుయా ఆస్పత్రి) నందు జిల్లా కలెక్టర్ గారు ఛైర్మన్ హోదాలో అధ్యక్షత వహించి, స్థానిక ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కో చైర్మన్ హోదాలో, డాక్టర్ ఎం. గురుమూర్తి తిరుపతి పార్లమెంటు సభ్యులుగా పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ రవి ప్రభు మెంబర్ కన్వీనర్ హోదాలో అజెండా అంశాలపై కమిటీకి నివేదించారు. కమిటీలో మునుపటి %ఐణా% సమావేశం యొక్క మినిట్స్ మరియు ఆమోదించబడిన తీర్మానాలపై సమీక్షించి సమావేశంలో కమిటీ పలు సూచనలు చేశారు. అందులో ఆక్సిజన్ పైప్‌లైన్ల నిర్వహణకు టెండర్లు పిలవాలని, ఒక నెలలోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, %ూామీ×ణజ%ని కలెక్టర్ ఆదేశించారు. మహాప్రస్థానం వాహనాలకు సంబంధించి, అధిక సంఖ్యలో వాహనాల కోసం ఉన్నతాధికారులను సంప్రదించాలని సూపరింటెండెంట్‌కు సూచిస్తూ మహాప్రస్థానం వాహనాలు అందుబాటులో లేని సందర్భంలో రవాణా కోసం నిధిని ఉపయోగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలోనూ రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఎలక్ట్రికల్ ఇంజనీర్, %ూామీ×ణజ% గతంలో కోవిడ్ వార్డులలో ఉపయోగించని ఎయిర్ కండీషనర్‌లను డ్యూటీ డాక్టర్ల గదులు మరియు అత్యవసర మెడిసిన్‌లోని ఇతర ప్రదేశాలకు ఎక్కడైనా అవసరమైనప్పుడు మార్చమని ఆదేశించారు.

తదుపరి సమావేశం సెప్టెంబర్ 27న నిర్వహించాలని సూచించారు. ఎజెండాలోని మిగిలిన అంశాలను ఆ రోజు చర్చించాలని చైర్మన్ ఆదేశించారు. తదుపరి సమావేశానికి అన్ని విభాగాల ప్రధాన విభాగాధిపతులు, %ూవీఔ% ఏజెన్సీ, %ూా%1 శానిటేషన్ ఏజెన్సీ, ఎక్స్‌పర్ట్ సెక్యూరిటీ సర్వీసెస్, నెట్రో ప్లస్, ప్రమోదిని ఏజెన్సీలు, నర్సింగ్ సూపరింటెండెంట్, సిరిక్స్ ఏజెన్సీ, బయోమెడికల్ ఇంజనీర్ మరియు జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులను రావలసినదిగా ఆదేశించడమైనది.

ఈ సమావేశంలో డా.పి.ఎ. చంద్రశేఖరన్ ప్రిన్సిపాల్, ఎస్.వి. మెడికల్ కళాశాల, తిరుపతి ఎపిఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎం శివరామి రెడ్డి, తిరుపతి జిల్లా ఆరోగ్య %ఁ% వైద్యాధికారి డాక్టర్ యు శ్రీహరి, మెంబర్ బి.లక్ష్మీపతి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటింటి ఓటర్ల సర్వే వేగంగా చేపట్టండి.

**తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య**



తిరుపతి నియోజకవర్గ చేస్తున్న ఇంటింటి ఓటర్ల సర్వే వేగంగా నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి ఓటర్ల సర్వే నిర్వహణపై మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో సూపర్ వైజర్లు, అసిస్టెంట్ సూపర్ వైజర్లతో తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటి ఓటర్ల సర్వే చాలా ఆలస్యంగా జరుగుతోందని అన్నారు. ఆలస్యం గా సర్వే చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి సంవత్సరం ఈ సమ్మరీ రివిషన్ లో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. మీరందరూ సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి ఎవరైనా మరణించారా? ఇల్లు మారారా? అడ్రెస్స్ మార్పులు ఏమైనా ఉన్నాయా? అని వివరాలు సేకరించాలని అన్నారు. , కొత్త ఓటు నమోదు చేసుకునే వారికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని, కొత్త ఓటర్ నమోదుకు సంబందించిన అన్ని ధ్రువపత్రాలు పరిశీలించాలని అన్నారు. డూప్లికేట్, షిఫ్టింగ్, మరణించిన ఓట్లలో చాలా జాగ్రత్త వ్యవహారించాలని అన్ని ధ్రువ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఇచ్చిన గడువులోపు వారికి వారికి పరిధిలో ఈ సర్వేని పూర్తి చేయాలని అన్నారు. ఈ సమ్మరీ రివిషన్లో ఏదైనా తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ బాగ్యలక్ష్మి, డి.టి.జీవన్, తదితరులు ఉన్నారు.

## లేబర్ చట్టం నిబంధనలు పాటించండి

**మెకానికులకు లేబర్ అధికారుల ఆదేశం**



తిరుపతి సెప్టెంబర్ 17 మనం న్యూస్ : లేబర్ చట్టం నిబంధనలను మెకానికులందరూ తప్పనిసరిగా పాటించాలని తిరుపతి టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ నేతలకు మెకానిక్ కు లేబర్ శాఖ కమిషనర్ లల్లప్ప అధికారులు లక్ష్మీనారాయణ రాజయ్య ప్రసాద్ ఆదేశించారు . ఈ మేరకు వారు మంగళవారం అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డిని కలిసి కార్మిక శాఖ చట్ట నిబంధనల కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకోవలసిన చిన్నపిల్లలను పనిలో పెట్టుకోవడం చట్ట విరుద్ధమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని కార్మిక శాఖ అధికారులకు పిల్లలను పనిలో పెట్టుకొని వారి భవిష్యత్తును నాశనం చేయడం సరికాదని. పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను కార్మిక శాఖ ప్రతిష్టంగా అమలు చేస్తుందని తెలియజేశారు . ఎందుకు తిరుపతిలోని మెకానికల్ సంత సహకారం అందించి పిల్లలను పనిలో పెట్టుకునే విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. ఎవరైనా మెకానిక్స్ నిబంధనలకు విరుద్ధంగా పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు అసోసియేషన్ నాయకులు సంఘంలోని మెకానిక్ లు అందరికీ కచ్చితంగా నిబంధనలో పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. తామందించే సూచనల మేరకు మెకానిక్ షాపుల్లో పిల్లలను నియమించుకునే విధానానికి స్వస్తి పలికి కార్మిక శాఖ అధికారులకు సహకరించాలని కోరారు .

**చారాల సీజేఎఫ్ లో ఏనుగుల దాడి 2 లక్షల పంట నష్టం.**



చౌడేపల్లి సెప్టెంబర్ 17 మనం న్యూస్: మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ పరిధిలో గల చారాల సీజేఎఫ్ లో సోమవారం రాత్రి ఏనుగులు దాడి చేశాయి ఈ దాడిలో పంట పొలాలు తీవ్రంగా ధ్వంసం అయ్యాయి గంగాధరం సుబ్రహ్మణ్యం శ్రీనివాసులకు చెందిన వరి మామిడి టెంకాయ పంటలు ధ్వంసం అయ్యాయి సోమల అడవిలో నుంచి ఏనుగుల గుంపు పొలాలపై పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు వాటి విలువ రూ 2 లక్షల వరకు ఉంటుందని రైతులు వాపోయారు విషయం తెలుసుకున్న తహసిల్దార్ హనుమంతు నాయక్ పంట నష్టాన్ని అంచనా వేయాలని వీఆర్వో పురుషోత్తం రావు ను ఆదేశించారు ఈ మేరకు వీఆర్వో తో పాటు ఫారెస్ట్ అధికారి రవికుమార్లు సీజేఎఫ్ఎస్ లో ఏనుగులు ధ్వంసం చేసిన పంట పొలాలను పరిశీలించారు రైతులు తమ గోడును అధికారులకు వివరించారు

## అల్ బెండజోల్ తో నులిపులు పురుగుల నిర్మూలన



చౌడేపల్లి సెప్టెంబరు 17 మనం న్యూస్: అల్ బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నిర్మూలన జరుగుతుందని మండల వైద్యాధికారులు పవన్ కుమార్ పూజా లు అన్నారు చౌడేపల్లి లదిగం పీహెచ్‌సీఎల్ పరిధిలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం జరిగింది చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లద్దీగంలో అంగన్వాడి కేంద్రం విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు అంటువ్యాధులు ప్రబులుతున్న ప్రస్తుత సమయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు ఏదైనా తిన్న తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి అన్నారు బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకూడదన్నారు నులి పురుగుల నుంచి రక్షణ అవసరమన్నారు రక్తహీనత పిల్లల్లో పెరుగుదల వంటి సమస్యలు ఉండమన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## 2003 కు ముందు డికెటి పట్టాలను సెటిల్మెంట్ భూములుగా చేస్తున్నాం

**తాసిల్దార్ సుధాకర్**



తవణంపల్లి సెప్టెంబరు 17 మనంన్యూస్ తవణంపల్లి మండల కేంద్రం తహసిల్దార్ రెవెన్యూ కార్యాలయంలో రెవిన్యూ సర్వేర్లకు మంగళవారం తాసిల్దార్ సుధాకర్ తెలియజేస్తూ 2003 కు ముందు డీకేటి పట్టాలను సెటిల్మెంట్ భూములుగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వాటిని పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరలు జారీచేసినట్లు మండల తాసిల్దార్ సుధాకర్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆయన పత్రికా మాట్లాడుతూ రాష్ట్ర నీళ్ళ ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు 23 కన్నా ముందు అప్పటి ప్రభుత్వం డీకేటి భూములను సెటిల్మెంట్ భూములుగా పరిగణిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి అవకతవకలకు పాల్పడి ఉంటే వాటిని రద్దు చేయాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధన మేరకు మార్పు జరిగిందా లేదా పూర్తి స్థాయిలో రికార్డులను రెండు వారాల్లో పరిశీలించి నివేదికలను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరేష్ కుమార్ ఎం ఆర్ ఐ వెంకటరమణ సర్వేయర్ బాబు వీఆర్వోలు రాజశేఖర్ భాస్కర్ వెంకట ముని సుబ్రమణ్యం శివకుమార్ శ్రీనివాసులు భానుమూర్తి లోకేశ్వరి దశరథన్ నేతాజీ పాల్గొన్నారు

## ప్రధాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన వెంకటాద్రి యాదవ్

**300 మంది నిరాశ్రయులకు అన్నదాన వితరణ**



రేణిగుంట సెప్టెంబర్ 17,2024: మాన్యశ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి దేశ ప్రధాని అయిన సందర్భంగా తిరుమల శ్రీవారి మెట్లు మార్గం గుండా నడుచుకుంటూ వెళ్లి తిరుమల చేరుకుని తలనీలాలు సమర్పించిముక్కు చెల్లించుకున్నారు అనంతరం అలిపిరి పాదాల వద్ద 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి సంబరాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా వేంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ ఆయురారోగ్యాలను ప్రధానమంత్రికి ఆ భగవంతుడు అందించాలని మన దేశం అభివృద్ధికి ఇంకా మున్ముందు తీసుకెళ్లాలని చెప్పి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తిరుమల లో ముక్కులను చెల్లించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## నేషనల్ డీ వార్మింగ్ డే జాతీయ నులిపురుగుల దినోత్సవం



తవణంపల్లి సెప్టెంబర్17మనంన్యూస్ తవణంపల్లి మండలం అరగొండ బాలికల పాఠశాలలో నేషనల్ డి వార్మింగ్ డే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మన మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ కలం అజాద్ మండల విద్యా శాఖ అధికారి త్యాగ రాజ రెడ్డి అదేవిధంగా మండల సి. హెచ్. ఓ రాజమణి అరగొండ జిల్ల పరిషత్ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి మరియు వైద్య బృందం నులి పురు నీళ్ళ ఉప్పుగుల నివారణకు ఆల్బండజోల్ మాత్రలు పిల్లలకు వేయించారుఈ సందర్భంగా ఒకటవ సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు 84 14 పిల్లలు గాను 81 71 మంది పిల్లలకు ఆల్బమ్ జోల్ మాత్రలు వేయించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## 20 న కుప్పం ఎం పి డి ఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ: జిల్లా కలెక్టర్

చిత్తూరు,సెప్టెంబర్ 17: సెప్టెంబర్ 20 న శుక్రవారం కుప్పం ఎం పి డి ఓ కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి నియోజక వర్గ, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని, నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యకమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## 108 వాహన ఉద్యోగాలకు పత్రికా ప్రకటన




గుడిపాల సెప్టెంబర్ 17 మనం న్యూస్ 108 సర్వీసులో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం, 108 సర్వీసులు మరింత విస్తరించడానికి ఖాళీగా ఉన్నటువంటి ఈ.ఎం.టి (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) పోస్టులను భర్తీ చేయుటకు చిత్తూరు జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ఖాళీగా ఉన్నటువంటి ఈ.ఎం.టి పోస్టులకు అర్హులైనటువంటి అభ్యర్థులు బిఎస్సి నర్సింగ్ ఎమ్మెటి, లైవ్ సైన్స్, బీఫార్మసీ, జి యన్.యం, చదివిన వారు అర్హులు, అర్హులైన అభ్యర్థులు ఈనెల 19వ తేదీ లోపు 108 ఆఫీసు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి చిత్తూరు నందు నేరుగా అభ్యర్థులు తమ బయోడేటా (రెస్యూమ్) ను ఇవ్వవలసిందిగా మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9742 4968 02, 8019 8746 84, 9502 146 14 సంప్రదించవలసిందిగా చిత్తూరు జిల్లా మేనేజర్ గారు ఓ ప్రకటనలో తెలియపరిచారు,

## వరద కార్మికులకు బారీ ఎత్తున నిత్యావసర సరుకులు పంపిణీ



(శ్రీరంగరాజపురం మనం న్యూస్ సెప్టెంబర్ 17 ): వరద కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న విజయవాడ రజిక చైతన్య సేవా సంస్థ ఆధ్వర్యంలో రజక సంస్థ రాష్ట్ర కార్యాలయంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాకినాడ రామారావు ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల రూపాయలు వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ జన్మభూమి కమిటీ సభ్యురాలు చిత్తూరు జిల్లా కార్వేటినగరం మండలం కొల్లాగుంట గ్రామం చెందిన రజక చైతన్య సేవ సమస్త సీనియర్ మహిళా అధ్యకరాలు మోహన వల్లి హాజరైన ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున వరద బాధితులకు సరుకులు పంచడమైనది. ఈ కార్యక్రమంలో విజయవాడ సంస్థ కమిటీ సభ్యులు రాష్ట్ర సంస్థ నాయకులు హాజరయ్యారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టుకున్న.

**తహశీల్దారు ఎ. శివ రామసుబ్బయ్య**



చంద్రగిరి సెప్టెంబర్ 17 మనం న్యూస్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్లను తహశీల్దారు ఎ. శివరామ సుబ్బయ్య పట్టుకున్నారు. మంగళవారం స్వర్ణముఖి నది చంద్రగిరి శ్రీనివాస మంగాపురం రోడ్డు గోవింద నామం స్థల పరిశీలనలో వెళ్లిన తహశీల్దారు శివరామ సుబ్బయ్య స్థల పరిశీలిస్తున్న సమయంలో స్వర్ణముఖి వాగులో అక్రమంగా ఇసుక తరలించడం గమనించిన తహశీల్దారు నాలుగు ట్రాక్టర్లను పట్టుకుని మండల రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు విజయ్ కుమార్, వాసు, పురుషోత్తం, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17,మనం న్యూస్. జనసేన పార్టీ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బోలి శెట్టి శ్రీనివాస్ మంగళవారం శివుని దర్శించుకున్నారు.ఆయనకు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనంఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మాధవ మహేష్, ఈర్ల చిరంజీవి, వేణుగోపాల్,నక్క ప్రసాద్, షేక్ ఆరిఫ్ , జానీ భాష, హుస్సేన్,మహర్షి, జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**విశ్వకర్మ విశ్వాన్ని సృష్టించిన దేశ శిల్పిగా ప్రసిద్ధి : జిల్లా కలెక్టర్**





చిత్తూరు,సెప్టెంబర్ 17: విశ్వకర్మను ప్రపంచంలోనే మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా సచివాలయం లోని పాత గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వ కర్మ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 న శ్రీ విరాట్విశ్వకర్మ జయంతి మహోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సందర్భంగా శిల్పకారులను, కళాకారులను గౌరవించు కోవాలన్నారు. విశ్వ బ్రాహ్మణులు తమ అత్యుత్తమ శిల్పకళా నైపుణ్యం తో కర్ర, ఇనుము, పిత్తళి, బంగారం వంటి వస్తువుల రూప కల్పనలో దశాబ్దాలుగా తమ వృత్తినికొనసాగిస్తున్నారన్నారని, వీరి శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేస్తుందని, ఆర్థిక సహాయం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు మౌలిక వసతులు అంద జేయడం ద్వారా భరోసా కల్పిస్తోందన్నారు. ఈ విశ్వకర్మ జయంతి సంధర్భంగా మనం శిల్పకారులు మరియు కళాకారులు ఎంత ముఖ్యమో గుర్తించాలని, వారి కృషి మరియు వారసత్వం మనం తరతరాలుగా స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా, డి ఆర్ డి ఏ పి డి తులసి, సోషల్ వెల్ఫేర్ డి డి రాజ్యలక్ష్మి, కలెక్టరెట్ ఏ ఓ కులశేఖర్ లతో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, ఓవిసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రంభ దొరబాబు, విశ్వకర్మ స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరత్నం రెడ్డి, కోశాధికారి కృష్ణమాచారి, శివకుమార్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దాం

**ఆరోగ్యకరమైన సమాజాన్ని భవిష్యత్ తరాలకు అందిద్దాం.**

**ప్రతి మునిసిపాలిటీ, మండలాలలో గల ప్రభుత్వ వసతి గృహాలను పరిశుభ్రం చేయండి: జిల్లా కలెక్టర్**



చిత్తూరు, సెప్టెంబర్ 17: స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఎం పి డి ఓ లు, ఈ ఓ పి ఆర్ డి లతో నేటి (సెప్టెంబర్ 17) నుండి ప్రారంభమవుతున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన అంశాలకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరితో కలసి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 1 వ తేదీ వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవా"కార్యక్రమాలను అన్ని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలోనిర్వహించాలని అధికారులందరూ సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. ప్రధానంగా ప్రజాప్రతినిధులను,ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛతా హి సేవ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ప్రధానమని వీరి ద్వారా మార్పుమొదలవుతుందన్నారు. షెడ్యూల్ ప్రకారం 15 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలకు సంబందించి ప్రణాళికలను సిద్ధం చేయాలని డి పి ఓ ను, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహిం చాలన్నారుపరిసరాల పరిశుభ్రత ను ప్రభుత్వ కార్యాల యాలువిద్యా సంస్థలు, బహిరంగ స్థలాలలో నిర్వహించాలన్నారు. దీనితో పాటు డ్రైనేజి వ్యవస్థను శుభ్రం చేయటం, ఇంటింటి చెత్త సేకరణ పక్కాగా నిర్వహించాలని సూచించారు. గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని ఎక్కడా వారి జీతాలకు సంబందించి సమస్యలు లేకుండా చెల్లింపులు చేసి వారిని పారిశుద్ధ్య నిర్వహణలో నిమగ్నం చేయాలన్నారు. దీనితో పాటు వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేయాలని క్లోరినేషన్ ప్రక్రియను నిర్వహించేలా పంచాయతీ సెక్రటరీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ప్రతి పంచాయతీ/మునిసిపాలిటీ లో చెత్త కుప్పలను తొలగించాలని, రోడ్డు కు ఇరువైపులా ఉన్న వ్యర్థ పదార్థాల కుప్పలను కూడా శుభ్రం చేయాలని తెలిపారు.

ప్రతి మునిసిపాలిటీ, మండలాలలో కల ప్రభుత్వ వసతి గృహాలలో కూడా పరిశుభ్రం చేయాలని, సెప్టిక్ ట్యాంక్ లని శుభ్రం చేయాలన్నారు. ఈ పనిని డ్రైవ్ మోడ్ లో చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం ఆరోగ్య శిభిరాలను నిర్వహించాలని, వారికి హెల్త్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లిస్తున్నట్లైతే అందుకు సంబందించిన చెల్లింపులు సరిగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపాలిటీలు, మండలాలలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఉన్న సిబ్బంధి, వసతులతో ఒక పంచాయతీ/వార్డును పూర్తిగా శుభ్రం చేసిన పిదప మరొక పంచాయతీని ఎంపిక చేసుకొని పనులు చేపట్టాలన్నారు. ఈ విషయంలో కుప్పం మునిసిపాలిటీ/మండలం వారి పనితీరు బాగున్నదని అభినందించారు. మునిసిపల్ కమిషనర్లు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని దీనితో పాటు ట్యాక్స్ కలెక్షన్ పన్నుల వసూళ్లు, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జెడ్ పి సి ఇ ఓ గ్లోరియా, డి పి ఓ లక్ష్మీ డి ఆర్ డి ఏ, హౌసింగ్ పి డిలు తులసి, పద్మనాభం సాంఘీక సంక్షేమ శాఖ డి డి రాజ్యలక్ష్మి, ఎల్ డి ఎం హరీష్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఎస్వీయూ ఉద్యోగుల భారీ విరాళం

**మంత్రి లోకేష్ కు రూ.47 లక్షల చెక్కు అందజేత**



రాష్ట్రంలో ఊహించని వరదలతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు తాము అండగా ఉంటామంటూ ఎస్వీయూ ఉద్యోగులు మానవత్వం చాటుతూ ముందుకొచ్చారు. వర్సిటీలోని టీచింగ్, నాన్ టీచింగ్, టైం స్కేల్, ఎన్ఎంఆర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ లు కలిసి ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా కేటాయిస్తూ 47 లక్షలు సేకరించారు. ఈ మొత్తాన్ని మంగళవారం రాష్ట్ర రాజధాని అమరావతిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వర్సిటీ ఇన్చార్జి వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వీసీ, రిజిస్ట్రార్ వెంట రాయలసీమ వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య అమర్ నాథ్, బోధనేతర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, సుబ్రమణ్యం, టైం స్కేల్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్ నాయుడు, గోపి, ఎన్ఎంఆర్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జయచంద్ర బాబు, సిద్ధయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎస్వీయూ ఉద్యోగుల సేవా భావాన్ని అభినందించారు. రాష్ట్రంలో వరద బాధితులకు అండగా నిలవడానికి ఎస్వీయూ తొలిగా ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఎస్వీయూ అభివృద్ధికి గతంలోనూ ఎంతో సహకరించామని, మున్ముందు సైతం ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం ఉంటుందన్నారు. బోధన, పరిశోధన, ఉద్యోగ కల్పన రంగాల్లో మరిన్ని ఫలితాలను సాధించాలంటే ఉద్యోగుల సహకారం పూర్తిస్థాయిలో ఉండాలని కోరారు. అనంతరం ఉద్యోగసంఘ నాయకులు మాట్లాడుతూ టైంస్కేల్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్ళకు పెంచాలని కోరారు. ఎన్ఎంఆర్ ఉద్యోగులకు టైంస్కేల్ ను వర్తింపజేయాలని కోరారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.

**పేదలకు అన్న దానం**

**కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్**




తిరుపతి సెప్టెంబర్ 17 మనం న్యూస్ : స్థానిక గాంధీ రోడ్డు లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయము నందు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన వేడుకలో 750 మంది పేదలకు అన్న దానం ను ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించారు . మొదటిగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వెయ్యి మంది పేదలకు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమము చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బి.జే. పీ. జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యకులు శ్రీ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి , అలాగే రాష్ట్ర బిజెపి నాయకులు భాను ప్రకాష్ రెడ్డి , బిజెపి నాయకులు అజయ్ కుమార్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్ , బిజెపీ నాయకులు జల్లి మధుసూదన్ , ప్రశాంత్ రాజు మరియు తుపాటి కిషోర్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ గత 20 సంవత్సరములుగా ఈ ట్రస్టు ద్వారా కార్యక్రమాలు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యంగా బడుగు బల బలహీన వర్గాల మహిళల విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు కోట్లు వెచ్చిస్తూ చేస్తున్నామని భవిష్యత్తులో ఈ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తూ మంగళవారం కస్తూరిబా గాంధీ ట్రస్ట్ ప్రధానమంత్రి 74వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని చాలా సంతోషకరమని అగ్రరాజ్యాలతో పోటీపడి భారతదేశాన్ని దేశ ప్రధాని ప్రగతి పతము లో నడిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తూ తెలియజేశారు అటు ముఖ్యమంత్రిగా ఇటు దేశ ప్రధానిగా మంచి పరిపాలన అధ్యక్షులుగా ప్రజలకు పరిపాలన అందిస్తున్నారని ఈ సందర్భంగా దేశ ప్రధాని సేవలను డాక్టర్ పి సి రాయలు ను కొనియాడారు. బిజెపి రాష్ట్ర నాయకులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భావజాలాల వల్ల చిన్న స్థాయి నుంచి చిన్న స్థాయి. నుంచి ముఖ్యమంత్రిగా ఇటు దేశ ప్రధానిగా అద్భుతమైన పరిపాలన అందిస్తూ దేశాన్ని సురక్షితంగా నడిపిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్నారని ఎలాంటి అవినీతి ఆరోపణ లేకుండా చక్కగా పరిపాలిస్తున్నారని ఎంతోమంది యువతకు ఆదర్శప్రాయాలుగా ఉన్నారని ఈరోజు దేశవ్యాప్తంగా జన్మదిన వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. జాతీయ బి. జే.పీ. కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సున్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ అగ్రరాజ్యాల సరసన మన దేశం నిలబడిందని ఆగరాజ్యాల్లోని మన భారతదేశాన్ని మూడవ అగ్రస్థానంలో నిలిపిన గొప్ప నాయకుడు మన భారతదేశ ప్రధానమంత్రిని అగ్ర దేశాలలో మన ప్రధానమంత్రిని ప్రశంసించారని అలాగే గత 20 సంవత్సరాలుగా కస్తూర్బా గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం చేస్తున్న ట్రస్ట్ సేవా కార్యక్రమాలను ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు ని వారి సేవలను కొనియాడారు. తదనంతరము వెయ్యి మందికి స్థానిక పేద ప్రజలకు అన్నదానం వితరణ చేసినారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపీ నాయకులు మరియు బండి మధుసూదన్ రెడ్డి , ఉదయగిరి కృష్ణమూర్తి సుబ్రహ్మణ్యం రెడ్డి , ఉమా , కార్యాలయ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి భూములు స్థలాల పెండింగ్ సమస్యల త్వరితగతిన పరిష్కారానికి చర్యలు

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**




తిరుపతి, సెప్టెంబర్17: శెట్టిపల్లి భూముల, స్థలాల సమస్య పరిష్కార దిశగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జేసీ శుభం బన్సల్, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య లతో కలిసి సంబంధిత రెవెన్యూ అధికారులు, మునిసిపల్ ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులు, శెట్టిపల్లి సాధన సమితి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూములు స్థలాల పెండింగ్ సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. మూడు వారాలు లోపు నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే శెట్టిపల్లి సాధన కమిటీ సభ్యులతో విస్తృతంగా చర్చిస్తూ త్వరిత గతిన సదరు పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అదనపు సిబ్బందిని కూడా ఈ కార్యక్రమం కొరకు కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నిషాంత్ రెడ్డి, తుడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తిరుపతి అర్బన్ తాశిల్దార్ భాగ్యలక్ష్మి, డిటి అశోక్ రెడ్డి, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బుచ్చినాయుడు

# కండ్రిగ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం





సెప్టెంబర్ 17వ తారీఖున జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం రెండవ విడత జరిగినది. బుచ్చినాయుడు కండ్రిగ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో, ఏకలవ్య గురుకుల పాఠశాలలో మరియు పాఠశాలకు వెళ్ళని పిల్లలకందరికీ ఒక సంవత్సరంలో నుండి 19 సంవత్సరముల పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ మధ్యాహ్నం భోజనం తర్వాత నమిలి మింగించడం ద్వారా ఈ నులి పురుగుల నివారణ దినోత్సవంను విజయవంతం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆశలు,అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఎం యల్ హెచ్ పి లు, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా బుచ్చినాయుడుకండ్రిగ ఉన్నత పాఠశాల యందు ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు, విద్యాధికారి, మండల అభివృద్ధి అధికారి త్రివిక్రమ రావు పాఠశాల విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి శరీర శుభ్రత గురించి మరుగుదొడ్ల వినియోగం గురించి, రక్తహీనత గురించి పౌష్టికాహారం గురించి తెలియజేయడం జరిగినది. తదుపరి పిల్లలందరికీ మరియు పాఠశాల బృందానికి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ నమిలి మ్రింగించడం జరిగినది. బుచ్చినాయుడు మండలం లో 6213 మంది పిల్లలకు గాను 6143 మంది పిల్లలకు ఆల్బెండికల్ టాబ్లెట్స్ మింగించడం జరిగినది. హాజరుకాని మిగిలిన పిల్లలకు సెప్టెంబర్ 25 వ తారీఖున జరుగుతుందని తెలియజేశారు.

# అన్నమయ్య జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి





మదనపల్లి. సెప్టెంబర్ 17.మనం. న్యూస్ : మదనపల్లి.నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలోనూతన కమిటీ ఎన్నిక అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మదనపల్లి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం మదనపల్లిలోని %ూఖ% భవన్ నందు సమావేశం వినయ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాధవ్,కోటేశ్వరరావు గారు హాజరయ్యారు, తదనంతరం వారు మాట్లాడుతూ రాజంపేటలో జరిగే అన్నమయ్య జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని సమరశీల విద్యార్థి ఉద్యమాల రథసారథి భారతదేశ విద్యార్థి లోకానికి స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగించి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించే శోధక శక్తి అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ బ్రిటిష్ పరాయి పాలకుల బానిస చరనుంచి మాతృభూమి విముక్తికై వీరోచిత స్వాతంత్రోద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం జన్మ హక్కు అని చాటిందని భారత దేశ విద్యార్థి లోకాన్ని ఏకం చేసి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో పుట్టి పెరిగి అశేష త్యాగాలు చేసి సుదీర్ఘ చరిత్ర కలిగి 89 సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఏకైక విద్యార్థి సంఘం (%ూఅంట%) అని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని అలాగే మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని సొంత భవనాలను నిర్మించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పున:ప్రారంభించాలని వారు అన్నారు. జనరల్ బాడీ సమావేశం అనంతరం విద్య వ్యతిరేక విధానాల పైన భవిష్యత్తు ఉద్యమ ప్రణాళికను రూపొందించుకోవడానికి 36 మందితో నూతన కమిటీ కార్యవర్గం ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా కమలాకర్,వినయ్, ఉపాధ్యక్షులుగా నవీన్, చరిత, శ్రీనాథ్, సహాయ కార్యదర్శిగా చందు, ఇలాహి, భాను, కోశాధికారిగా సాయికిరణ్,కార్యవర్గ సభ్యులుగా భాను ప్రకాష్, షారుక్ సుఫియా, కార్తీక్, నితిన్ కుమార్,నిరీష, పూజ ఈ నూతన కమిటీ భవిష్యత్తులో విద్య కాషాయకరణకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని విద్యార్థుల పక్షాన అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఉందని ప్రతి ఒక్క విద్యార్థి సమస్యను తన సమస్యగా తీసుకొని విద్యార్థులందరికీ న్యాయం చేసే విధంగా కమిటీ పని చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేష్ సహాయ కార్యదర్శి లు గర్ల్స్ కన్వీనర్ కో కన్వీనర్ భవిత, గంగారాణి నియోజకవర్గ గర్ల్స్ వింగ్ నాయకురాలు నిరీష, ప్రవంతి, %ూఖీ% మండల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద వారికి గూడు, కూడు, గుడ్డ నినాదంతో టిడిపి ఆవిర్భవించింది...

**ఎన్టీఆర్, చంద్రబాబు అడుగుజాడల్లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...**

**ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**

**రెడ్డివారి పల్లె పంచాయతీ నాయీ బ్రాహ్మణ కాలనీలో ఎన్టీఆర్ గృహాలను ప్రారంభం...**





చంద్రగిరి సెప్టెంబర్ 17 మనం న్యూస్ :పేదవారికి గూడు, కూడు, గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండలం, రెడ్డివారి పల్లి పంచాయతీ, నాయి బ్రాహ్మణ కాలనీలో దగ్గర నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ గృహాలను ఎమ్మెల్యే పులివర్తి నాని మంగళవారం ప్రారంభించారు. లబ్ధిదారులకు పట్టాలను అందించారు. కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి కూటమి పార్టీల నాయకులు, ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులు, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, రెడ్డివారిపల్లె సర్పంచ్ రేవతి ప్రకాష్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ ఔరంగ జేబు, అపూర్వ స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. వేద పండితులు ఆశీర్వచనాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకుని, మామిడి ఆకుల తోరణాలతో, అరటి మాకులతో అలంకరించుకున్న ఎన్టీఆర్ గృహాలను ఎమ్మెల్యే పులివర్తి నాని శాస్త్రోక్తంగా ప్రారంభించి, లబ్ధిదారులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ కర్త అయిన నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదు అన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికి పక్కా భవనం ఎన్టీఆర్ గృహాల పేరిట మంజూరు చేస్తున్నట్లు తెలియజేశారు. గత ప్రభుత్వం నివాసాలకు యోగ్యం కానీ అటవీ ప్రాంతాలను, నీటమునిగే ప్రదేశాలను ఇంటి స్థలాలుగా కేటాయించిందని, అక్కడ ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా చేతులెత్తేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జనావాసాలలో నివాసానికి అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ఇండ్ల స్థలాలను లబ్ధిదారులకు మంజూరు చేయనున్నట్లు వివరించారు. పెద్దల అడుగుజాడల్లో నడుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని చెప్పకొచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఎలాంటి సమస్యలకు లోను కాకుండా, సంతోషకర జీవితాన్ని గడపటానికి చంద్రగిరి ఎమ్మెల్యేగా తాను అన్ని విధాల చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి పార్టీల నాయకులు మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా, ముడిపల్లి సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు శివ కోటిరెడ్డి,రమేష్ రెడ్డి, ఏజిపల్లి బాల, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పాలక మండలి చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ పాలకమండలి మెంబర్ దేవి, సింగ్ సుధా, లంకెల్ల లలిత, కార్యకర్తలు, మహిళలు ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ పోలీసుశాఖ ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన.



సత్యవేడు, సెప్టెంబర్ 17,మనం న్యూస్. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రతపై శ్రీసిటీ పోలీస్ శాఖ అధికారులు కార్మికులకు మహిళలు భద్రత, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. శ్రీసిటీ పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక వెర్మీరిన్ పరిశ్రమ ఆవరణలో కార్మికుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మహిళా భద్రత, స్నాచింగ్ ఇతరత్రా నేరాల గురించి కార్మికులకు అవగాహన కల్పించి, నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.కార్యక్రమంలో శ్రీసిటీ డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు, సిఐ బి.వి.శ్రీనివాసులు మాట్లాడుతూ. ఉద్యోగాలు, లోన్లు, లాటరీల పేరిట మోసపూరిత ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను పలు రకాలుగా ప్రలోభ పెడుతూ, భయ పెడుతూ వారి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు తస్కరిస్తున్నారని తెలిపారు. నేరాల బారిన పడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా తెలియని వ్యక్తులు, నెంబర్లు నుంచి వచ్చే మెస్సేజులు, లింకులకు స్పందిచవద్దని సూచించారు. వాటిని వెంటనే తొలగించాలన్నారు. భయపెడుతూ ఫోన్లు వస్తే ఏమాత్రం ఆందోళనకు గురికాకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనుకోకుండా ప్రమాదాలు సంభవిస్తే, హెల్మెట్ వాడడం వల్ల కనీసం ప్రాణాలైనా రక్షించుకునే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడడం, మద్యం సేవించివుండడం నేరంగా పరిగణించబడుతుందన్నారు. పట్టుబడితే జరిమానా విధిస్తామన్నారు. రోడ్లు, కూడళ్లు వద్ద ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని చెప్పారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళా కార్మికుల భద్రతపై అవగాహన కల్పిస్తూ, పరిశ్రమలకు వెళ్లే మార్గంలో మరియు పరిశ్రమల లోపల వారి భద్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పరిశ్రమలకు వెళ్ళేటపుడు వాహనాల కోసం వేచి వున్నపుడు, బస్ స్టాప్ ల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొందరు ఏదో సాకుతో మాటలు కలిపి చైన్ స్నాచింగ్ కు పాల్పడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అలాగే పని ప్రదేశాలలో మరియు బయట లైంగిక వేధింపులకు గురైతే వెంటనే 100 లేదా 112 లేదా 1090 ఫోన్ నెంబర్ల ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళా కార్మికుల భద్రతకు పెద్దపీట వేస్తూ అవసరమైన చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటు, ఇతర ప్రత్యేక చర్యలు చేపట్టాలని పరిశ్రమ యాజమాన్యానికి సూచనలిచ్చారు.

అలాగే గంజాయి వాడకం, కోడిపందాలు, పేకాట వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపై ఏదైనా సమాచారం వున్నా పోలీసులకు తెలియజేయాలన్నారు. వేలాది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ అత్యుత్తమ పారిశ్రామికవాడగా ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న శ్రీసిటీ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసుశాఖకు సహకరిస్తున్న శ్రీసిటీ సెక్యూరిటీ విభాగాన్ని అభినందిస్తూ, శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో శ్రీసిటీ ఎస్పై హరిప్రసాద్, శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ వై.రమేష్, వెర్మీరిన్ పరిశ్రమ మానవ వనరుల విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాండూరు లో స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీ కార్యక్రమం

**మన ఆరోగ్యం మన చేతులో**



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 17, మనం న్యూస్, స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమం వరదయ్యపాలెం మండలం పాండూరు లో నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్ మొదటి రోజున మన గ్రామం మన పరిశుద్ధత కార్యక్రమమును నిర్వహించి. గ్రామంలో ఉన్న మురికి కాలువలను శుభ్రం చేశారు . మురికి నిలువ ఉంచడం ద్వారా అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని మన గ్రామం పరిశుద్ధత మురికి లేకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే స్వచ్ఛ భారత్ యొక్క లక్ష్యమని ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మురికి లేకుండా ఇంటి పరిసరాలను శుభ్రముగా ఉంచు కోవడం వల్ల అంటు వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడే విషయంలో దోహదపడుతుందని ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మన చేతుల ఉందని పంచాయతీ సెక్రెటరీ తిరుమల అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత కిష్టయ్య. ఎంపీటీసీ అంకమ్మ చిన్నయ్య. టిడిపి నాయకులు ప్రతాప్ రెడ్డి. జనసేన మండల కార్యదర్శి వంశీ. సచివాలయసిబ్బంది. యుగంధర్ రెడ్డి. పారిశుద్ధ్య కార్మికులు (గ్రీన్ అంబాసిడర్) ఆశ వర్కర్ జ్యోతి. స్కూల్ పిల్లలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## 20 న కుప్పం ఎం పి డి ఓ కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం: జిల్లా కలెక్టర్

కుప్పం సెప్టెంబర్ 17 మనం న్యూస్: కుప్పం ఎం పి డి ఓ కార్యాలయం లో గురువారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి నియోజక వర్గ, మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని, నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యకమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా శుభదిన్ భోజన్ కార్యక్రమంలో స్వీట్లు పండ్లు పంపిణీ



తిరుపతి జిల్లా,సత్య వేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం, ఇందిరానగర్ పంచాయితీ ఎంపీపీ పాఠశాలనందు నరేంద్ర మోడి జన్మదిన సందర్భంగా, శుభదిన్ భోజన కార్యక్రమంలో స్వీట్లు,పండ్లు పంపిణీ చేసిన నరేంద్ర మోడీ అభిమాని బిజెపి నేత గుత్తి త్యాగరాజు,స్వీట్స్ మురళి.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు,ఉపాధ్యాయులు శ్యాంసుందర్,మధ్యాహ్నం భోజనం కార్యకర్త పశ్చిమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుడు కరుణించక వేరుశనగ రైతు విలవిల

గుడిపాల సెప్టెంబర్ 17 మనం న్యూస్ మండలంలో సుమారు 2000 ఎకరాల వేరుశనగ పంట మిట్ట భూముల సాగుచేసిన రైతులు ఆవేదన చెందుతున్నారు, రాయలసీమలో ఖరీఫ్ వాణిజ్య పంట అయినటువంటి వేరుశనగ ప్రధాన పంటగా గుర్తించవచ్చు. గుడిపాల మండలంలో 2024 వ సంవత్సరం ఖరీఫ్ పంటలో వేరుశనగ పంట రెండు వేల ఎకరాలు మిట్ట భూముల పండించినటువంటి రైతులకు గత రెండు నెలలుగా వర్షాధారణ లేకపోవడంతో రైతులందరూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,వేరుశనగ పంట పూర్తిగా అడుగుతున్నాను నిలువునా ముంచేస్తుందని కనీసం ప్రభుత్వమైనా ఆదుకోకపోతుందా అని ఎదురుచూస్తున్న ఖరీఫ్ వేరుశనగ రైతులు. మా ఆవేదన అర్థం చేసుకుని అధికారులు క్షేత్రస్థాయిలో వర్షాధారణ నమోదును, వేరుశనగ పంటను పరిశీలించి మాకు తగు న్యాయం చేయవలసిందిగా పత్రిక రూపమున అభ్యర్థిస్తున్నామని రైతులు వెల్లడించారు.

## ఎంజీఎం స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 17,మనం న్యూస్. ఎం జి ఎం పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే ని నిర్వహించారు.ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల తాతలు అవ్వలు స్కూల్ కి మధ్యాహ్నం భోజనం తీసుకుని వచ్చి పిల్లలకు దగ్గరుండి వాళ్ళకి భోజనం తినిపించి వాళ్లతో ఆటలు, పాటలు ఆడుతూ సరదాగా గడిపారు. గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా గ్రాండ్ ఎంజిఎం ఉపాధ్యాయులు పేరెంట్స్ తో డాన్సులు, పాటలతో, గేమ్స్ తో వాళ్లను ఆడించి, పాడించి ఉత్సాహపరిచి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యయేతర సిబ్బంది మరియు గ్రాండ్ పేరెంట్స్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ప్రధాని పుట్టినరోజు వేడుక

**టిడిపి గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం**



తిరుపతి సెప్టెంబర్ 17 మనం న్యూస్ : తిరుపతి శివజ్యోతినగర్లోని తంబువానిగుంట ప్రభుత్వ పాఠశాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 74వ పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు గార్ల సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం ఆధ్వర్యంలో ప్రధా నోపాధ్యాయులు సుజాత, రఘునాథ్, సహకారంతో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశమించే క్రమశిక్షణతో పట్టుదలతో బాగా చదివి ప్రయోజకులు అవ్వాలని అందుకు నిదర్శనంగా టీ అమ్మే స్థాయి నుంచి దేశ ప్రధాని స్థాయికి మన ప్రధాని మోడీ అయ్యారని గుర్తు చేస్తూ విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగానే 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతీకనవలసిన విద్యార్థులకు స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రోత్సాహక బహుమతులను అందిస్తామని అలాగే పట్టుదలతో చదువుకుంటున్న పేదవారికి తమ వంతు సహాయాన్ని అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు జగన్నాథం మిత్ర బృందం కొండా రామారావు , సుబ్రమణ్యం ( సుబ్బు ) , ఆర్టిస్ట్ చంద్ర బాబు , చంద్రశేఖర్ , కామేశ్వరి , ఫాతిమా తదితరులు పాల్గొన్నారు .



## గృహాలను వెంటనే పూర్తి చేయాలి: కలెక్టర్ ఆనంద్

నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకం క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం భారత్ ప్రధానమంత్రి ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద నిర్మించిన గృహాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. నెల్లూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం కింద నిర్మించిన 2వేల573 గృహాలను పూర్తి చేసి ఈరోజు లబ్ధిదారులకు అప్పగించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం కింద 11 మండలాలలో 60 మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొత్తగా ప్రధాన మంత్రి అవాస్ యోజన కార్యక్రమం క్రింద 56 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ కార్యక్రమం 2.0 క్రింద కొత్తగా లబ్ధిదారులను గుర్తించి క్రొత్త ప్రతిపాదనలు విధివిధానాలను ప్రధానమంత్రి వర్చువల్ గా విడుదల చేశారన్నారు. జిల్లా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం క్రింద గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇంటి తాళాలను లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు . ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ దయాకర్,టిడ్ కో ఎస్. ఇ జాన్ సైమన్ , కావలి గృహ నిర్మాణ శాఖ ఇ. ఇ మాధవ రావు,డి.ఇ.ఇ డి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు మాధవయ్య, రామారావు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర మంత్రి హసన్ ముష్రిఫ్ ను కలిసిన అబ్దుల్ అజీజ్



నెల్లూరు, మనం న్యూస్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన మహారాష్ట్ర వైద్య, విద్య ప్రత్యేక సహాయ శాఖల మంత్రి హసన్ ముష్రీఫ్ ను తిరుపతి కరకంబాడి రోడ్డు లో గల బీవీఆర్ గెస్ట్ హౌస్ నందు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు తో కలిసి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హసన్ ను అబ్దుల్ అజీజ్ శాలువా పుష్పగుచ్ఛం తో సత్కరించారు. వారితో పాటు జాఫర్ షరీఫ్, మైనుద్దీన్, సాబీర్ ఖాన్, మైజుల్లా హుస్సేని, రియాజ్ తదితరులు ఉన్నారు.

## మంత్రి నిమ్మల ను కలిసిన గిరి ధర్ రెడ్డి



నెల్లూరు, మనం న్యూస్: అమరావతి రాష్ట్ర సచివాలయంలో జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మంగళవారం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్, కొండ్లపూడి లిఫ్ట్ ఇరిగేషన్ మరియు దేవరపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకు సంబందించిన సమస్యలను వివరించి, త్వరితగతిన పనులను పూర్తి చేయవలసినదిగా , ఇరిగేషన్ కాలువలు పూడికతీతలు, తూములు, గేట్లకు మరమ్మతులకు సంబంధించి ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ పనులను చేపట్టవలసినదిగా కోరుతూ మంత్రి కి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. నెల్లూరు రూరల్ ఇరిగేషన్ సమస్యలపై సానుకూలంగా జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారని గిరి ధర్ రెడ్డి తెలిపారు.

### హెూం మంత్రిని కలిసిన గిరిధర్ రెడ్డి



నెల్లూరు,మనం న్యూస్: విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ని క్యాంప్ కార్యాలయంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత వై.సి.పి. ప్రభుత్వంలో,నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల పై అక్రమంగా బనాయించిన కేసులను తీసివేయాలని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కోరారు. హెూం మంత్రి అనిత సానుకూలంగా స్పందించినట్లు గిరి ధర్ రెడ్డి తెలిపారు.ఐ

## ప్రపంచం మెచ్చిన నేత ప్రధాని నరేంద్ర మోదీజీ

(మొదటి పేజీ తరువాయి)

నిదర్శనమన్నారు. ఆయన తీసుకొచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలచే ప్రశంసలందుకుంటున్నాయని మోడీజీ సుపరిపాలనను ప్రసాద రావు కొనియాడారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రధాని నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకొని తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ హేమలత, ఎక్స్ ఎమ్మెల్సీ దొరబాబు, బిజెపి నాయకులు సామంచి శ్రీనివాసులు, చిట్టిబాబు , ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తండ్రి చెన్నకేశవ నాయుడు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఇతర వక్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

# నెల్లూరుజిల్లాను స్వచ్ఛత వైపు నడిపిద్దాం

**స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి**

**జిల్లాలో అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు**

**జాయింట్ కలెక్టర్ కార్తీక్ పిలుపు**

**నగరంలో ప్రజలను చైతన్యపరిచేలా స్వచ్ఛత హి సేవ ర్యాలీ**



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరుజిల్లాను స్వచ్ఛత వైపు నడిపించేందుకు ప్రజలందరూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం నగరంలోని విఆర్సి మైదానంలో స్వచ్ఛత హి సేవ ర్యాలీని జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి జేసీ మాట్లాడుతూ జిల్లాలో నేటి నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలను చైతన్యపరిచేలా నగరంలో సాగిన ర్యాలీ విఆర్సి నుంచి గాంధీబొమ్మ కూడలి వరకు కొనసాగి తిరిగి విఆర్సి మైదానం వరకు కొనసాగింది. గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్, కమిషనర్, జడ్పీ చైర్ పర్సన్, అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ ర్యాలీలో ప్లకార్డులు చేతబట్టిన విద్యార్థులు వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి... ప్రకృతిని పరిరక్షించండి, ప్లాస్టిక్ వద్దు... పర్యావరణ ముద్దు, ఎలక్ట్రిక్ వాహనాలను వాడండి.. కాలుష్యాన్ని అరికట్టండి, చెత్తను తొలగిద్దాం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛత హి సేవ పేరుతో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో వివిధ రకాలుగా పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నేటి నుంచి 15 రోజుల పాటు ఈ స్వచ్ఛతహిసేవ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల విజయవంతంలో జన్‌భాగీధారీ భూమిక చాలా ముఖ్యమన్న జేసీ, ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ ర్యాలీలో పెద్దఎత్తున విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేశారని, ఇదే స్ఫూర్తితో అక్టోబరు 2వ తేదీ వరకు జరిగే అన్ని కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలని జేసీ పిలుపునిచ్చారు.

**ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధిస్తాం : కమిషనర్ సూర్యతేజ**

నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే ఇక నుంచి జరిమానాలు విధిస్తామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ తమ వంతు కృషి చేయాలన్నారు.

పజలందరికీ కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి నెల్లూరును స్వచ్ఛ నెల్లూరు గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు అమోఘమని, వారందరికీ చెత్త సేకరణకు పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో కూడా మన జిల్లా నుంచి 60 శానిటేషన్ బృందాలు వెళ్లి అక్కడ పారిశుద్ధ్య సేవల్లో పాల్గొన్నాయని కమిషనర్ గుర్తుచేశారు. వీరందరిని కూడా అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా సత్కరించి వీరిని గౌరవించుకోనున్నట్లు ఆయన చెప్పారు.

**మన గ్రామాలను స్వచ్ఛత వైపు నడిపిద్దాం : జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ**

మహాత్మాగాంధీ ఆశయ సాధనలో భాగంగా మన గ్రామాలు, పట్టణాలను స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ పట్టణాలుగా తయారుచేసేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా అక్టోబరు 2వ తేదీ వరకు నిర్వహించనున్న పరిశుభ్రతా కార్యక్రమాలు, పచ్చదనం, పర్యావరణం, వ్యాసరచన పోటీలు, ఆరోగ్య శిబిరాల నిర్వహణ మొదలైన కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ ర్యాలీలో జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, డిఆర్‌డిఆర్, మెప్మా పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శాఖవరపు వేణుగోపాల్, రసూల్, అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ స్టోరేజ్ మరమ్మతులపై దృష్టి పెట్టండి







**మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్**

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 17: కావలి ప్రజలకు దాహార్తిని అందించే సమ్మర్ స్టోరేజ్ ఇంజనీరింగ్ పనుల మరమ్మతులను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం ఆయన పరిశీలించి తెలియజేశారు. కావలి పురపాలక సంఘం లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నందు మరమ్మత్తులని పరిశీలించి కావలి పట్టణ ప్రజలకు తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడవలసినది గా ఇంజనీరింగ్ విభాగము వారికీ ఆదేశించడమైనది. గత కొన్ని రోజులగా స్టమక్ స్టోరేజ్ వద్ద పైపులైన్లు లీకేజీ తో మరమ్మతులకు గురై పట్టణ ప్రజలకు నీరు అందించలేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ అంశంపై పత్రికలో ప్రచురించడం కూడా జరిగింది. ఈ సందర్భంగా డి సాయిరాం కుమార్ సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ కృషి చేస్తా ..

**సమాచార శాఖ డిడి సదారావు**



నెల్లూరు, మనం న్యూస్ : జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ కృషి చేస్తానని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని టౌన్ హాల్ (శ్రీ రేబాల లక్ష్మీ సరసారెడ్డి ఏసీ (జూనియర్) స్మారక భవనం) లో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీఈజేయూ) జిల్లా అధ్యక్షులు ఉడతా రామకృష్ణ అధ్యక్షతన, రాష్ట్ర నాయకులు ఉడతా శరత్ కుమార్ అతిథులను ఆహ్వానించగా.. 4వ జిల్లా మహాసభ అట్టహాసంగా సాగింది. ఈ సమావేశానికి డీడీ సదారావు ముఖ్య అతిధిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నాయుడు, గౌరవాధ్యక్షులు వేల్పుల శేషా చలపతి, గౌరవ సలహా దారులు గుండాల ప్రతాప్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార శాఖ డీడీ సదారావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేశామని వెల్లడించారు. యూనియన్లు అన్నీ ఏకతాటిపైకి రావడం శుభ పరిణామమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ల స్థలాలు వంటి పలు అంశాలపై రాష్ట్ర అధికారులను కలిసి విజ్ఞాపనలు ఇవ్వాలని సూచించారు.

యూనియన్ల నాయకులు మాట్లాడుతూఏపీఈజేయూ 4వ జిల్లా మహాసభకు విచ్చేసిన పలు యూనియన్ల నాయకులు ప్రసంగించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పీ. బాలకృష్ణ, జాప్ జిల్లా అధ్యక్షులు డీ. నరేష్ కుమార్, ఏపీజేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. శేఖర్ బాబు, ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్. శ్రీనివాసులు, ఏపీఎంఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీహరి, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎన్. మునీంద్ర, ఏ.పీ.ఈ.ఆర్.యూ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు.

**ఏపీఈజేయూ నూతన జిల్లా కమిటీ**

అధ్యక్షులు గా గట్టుపల్లి శివకుమార్, ప్రధానకార్యదర్శిగా వెలశిరి కుమార్ , కోశాధికారిగా మాటేటి రత్నప్రసాద్ ,

గౌరవ అధ్యక్షులు వేల్పుల శేషాచలపతి , గౌరవ సలహాదారులు గా గుండాల ప్రతాప రెడ్డి ,ఉపాధ్యక్షులుగా డి.వరప్రసాద్, సి. సరళ , ఎన్. సరస్వతి,కె. ఉదయ్ కుమార్ రెడ్డి ,షేక్.రిజ్వాన్ ,ఎ.వెంకటేశ్వర్లు ,సహాయకార్యదర్శులుగా డి.ఉదయ్ కుమార్, జి. సునీల్ కుమార్ ,కె.వెంకటరమణ , వి .మధుసూదన్ రావు ,కె గోపి , కార్యవర్గ సభ్యులు గా టి.రమేష్ ,జె. సుజిని ,షేక్.రఫీ, పి. చక్రధర్ , షేక్.జకావుల్లా వీరందరిని రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మేకపాటి మాల్యాద్రి వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# తిరుపతి నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. నగరంలోని ప్రతి ఒక్కరు తమ ఇల్లు, హాస్పిటల్స్, కార్యాలయాల తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తే నగరం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఈ స్వచ్ఛత హి సేవ లో భాగంగా వేస్ట్ ఆర్ట్, వాల్ ఆర్ట్ పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్ చేయిస్తున్నామని అన్నారు. నగరంలో ఖాళీ ప్రదేశాలని శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. పరిశుభ్రత అనేది మున్సిపాలిటీ, ప్రభుత్వానిదే బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మహిళా వర్సిటీ వి.సి.ప్రొఫసర్ ఉమా, రిజిస్ట్రార్ రజని, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి,, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, టూరిజం రిజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, సెట్విన్ సిఈఓ మురళికృష్ణ, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, రెవిన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లలు ఆరోగ్యంగా చురుకుగా ఉంటారు...

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భోజనం చేసిన పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలు మింగించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలంటే ఆరోగ్యం కూడా చాలా అవసరము అని అన్నారు. నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం,రోగ నిరోధక శక్తి పెంపొందాలన్నా పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుందని అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలకు దూరం చేసి నులిపురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ కార్యక్రమాన్ని సంవత్సరానికి రెండు సార్లు ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. 2 సం.పైన నుండి 19 సంవత్సరాల పిల్లలు, కిశోర బాలలకు 400 ఎం.జి. మాత్రలు, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర అనగా 200 ఎం.జి ట్యాబ్లెట్ భోజనం చేసిన తరువాత చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా పిల్లలు, కిషోర బాలల కడుపులో నులి పురుగులు నిర్మూలించడానికి ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల చప్పరించే మాత్రలను సంబంధిత విద్యా సంస్థలకు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సంబంధిత ఎంపిడిఓ, మునిసిపల్ కమీషనర్లు ఎన్డిడి యాప్ నందు ఎంత మందుల వివరాలు నమోదు చేయాలనీ సూచించారు. జిల్లాలో మొత్తం 4,93,608 మంది విద్యార్థులు ఉండగా అందులో అంగన్వాడీ కేంద్రాల నందు 98405 మంది, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నందు 3,15,915 మంది, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఇంటర్ మీడియట్ నందు 74523 మంది, బడిబయట పిల్లలు(10-19సం) 4765 మంది ఉన్నారని అందరికీ ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల చప్పరించే మాత్రలను అందేలా చూడాలని డిఎంహెచ్ఓ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ మాత్రలను అన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు తదితర విద్యా సంస్థలకు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించ వచ్చునని పేర్కొన్నారు. 1-2 సం.ల పిల్లలకు సగం మాత్ర 200 %ఎగ్రా% , 2 సం. పై బడి 19సం.ల పిల్లలకు 400%ఎగ్రా% ఒక మాత్ర చప్పరిస్తూ మింగించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షించాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమం పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున ఏదేని కారణం చేత డీ వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా సెప్టెంబర్ 25 న మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీహరి, డిఈఓ శేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయలక్ష్మి, డిప్యూటీ డి.ఎం.%ఽ% హెచ్.ఓ సుధారాణి, హరిత, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ బీఎస్కే పద్మావతి, డిపిఎంఓ శ్రీనివాస రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి శాంత కుమారి, లావణ్య, డిప్యూటీ డిఈఓ బాలాజీ, హెచ్ఎం మునిశేఖర్, మునిసిపల్ హెల్త్ అధికారి అన్వేష్ రెడ్డి, ఎ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.